## భూ సమస్యలపై దద్దరిల్లిన సర్వసభ్య సమావేశం

బ్రహ్మంగారిమఠం, నవంబర్ 2 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీపీ వీరనారాయణ అధ్యక్ష తన మండల సర్వసభ్య సమావేశానికి శాసన సభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి, జడ్పీటీసీ రామ గోవిందరెడ్డి, ఎంపీడీవో వెంగమునిరెడ్డి, తహశీల్దారు సువర్ణదేవి పాల్గొన్నారు. ఈ మండల సమావేశంలో వివిధ శాఖాధికారులు వివిధ అంశాలపై మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఎదుర్కొం టున్న వివిధ రకాల భూ సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని మంచినీటి కొరకే వంద శాతం నిదులు కేటాయించాలని ఎంపీడీవోకు ఎమె ్మల్యే సూచించారు. సమావేశానికి వచ్చిన ప్రజాప్రతినిధులు తహశీల్దారుపై సక్రమంగా పత్రాలు ఉన్నా తమ పని తామే చేయించుకోలేకున్నామని, ఇక సామాన్యుల పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆయన దృష్టికి తేవడంతో వచ్చేవారం ఆర్డీవో, తహశీల్దారు, వీఆర్వోలతో సమావేశం ఏర్పాటు చేసి భూ సమస్యలు పరిష్కరించేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు , ఎంపీటీసీలు, ప్రభుత్వ శాఖాధికారులు పాల్గొన్నారు.


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 03 నవంబర్ 2023




పురందేశ్వరిని కలిసిన జననేత యల్లటూరు శ్రీనివాసరాజు

## ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి

# అభివృద్ధి పట్ల అంకితభావమేది?

### కడప - బెంగుళూరు రైలుమార్గాన్ని సిఎం వద్దనడం సమంజమా?

### బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధరేశ్వరి




రాజంపేట రూరల్, నవంబరు 2 ప్రభాతవార్త

సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సొంత జిల్లా అభివృద్ధికి కేంద్రం సహకారం ఇస్తున్నా పట్టించుకోకుండా అభివృద్ధి పట్ల అంకితభావం లేకుండా వ్యవహరిస్తున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధరేశ్వరి ధ్వజమెత్తారు. కేంద్రం నిధులు మంజూరు చేస్తుంటే వద్దంటూ లేఖ రాసిన ఏకైక సిఎం జగనేనని విరుచుకు పడ్డారు. జగన్ తండ్రి వైఎస్ హయాంలో మంజూరు చేసిన అభివృద్ధి పనులను కూడ కొనసాగించని తనయుడని విమర్శించారు. గురువారం స్థానిక తోట కళ్యాణమండపంలో పార్టీ జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్ అధ్యక్షతన జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఓట్లు దండుకోవడం తప్ప సిఎంకు అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. కడప - బెంగుళూరు రైలు మార్గాన్ని 2008-09 ఆర్థిక సంవత్సరంలో వైఎస్ హయాంలో ప్రారంభించిన పనులకు జగన్ మోకాలు ఒడ్డారని మండిపడ్డారు. 2 వేల కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన ఈ రైలుమార్గం 255 కిలోమీటర్ల దూరం కాగా అందులో రాష్ట్రంలోనే 205 కిలోమీటర్లు వెళుతుందని గుర్తు చేశారు. అయినా కడప - బెంగుళూరు రైలు మార్గం వద్దంటూ కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లేఖ రాయడం సమంజసమా అని ప్రశ్నించారు. కేంద్రం రైలుమార్గం నిర్మిస్తామంటే వద్దనడం ఏమిటని ప్రశ్నించారు. సుపరిపాలన అంటే ఇదేనా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అన్నివిధాల సంపూర్ణ సహకారం అందిస్తున్నా జగన్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలేదని విరుచుకు పడ్డారు. ఇలాంటి సిఎం రాష్ట్రానికి అవసరమా అని ప్రశ్నించారు. ప్రజలు ఆలోచించాలని కోరారు. రాజంపేట బిజెపి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు ప్రజలు ఆదరించారని గుర్తు చేశారు. రాజంపేటతో తనకు చాలా అవినాభావ సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు. వైకాపా హయాంలో రాజంపేటకు తీరని అన్యాయం జరిగిందని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే సొంత చిన్నాన్న భాస్కర్‌రెడ్డి నందలూరు మండలానికి మంజూరు చేసిన నిధులను మింగేశారని ఆరోపించారు. ఎమ్మెల్యే, జడ్‌పి ఛైర్మన్‌లు కేంద్రియ విద్యాలయానికి స్థలం మంజూరు చేసినా అడ్డుకొంటూ అభివృద్ధి నిరోధకులుగా మారారని ఆరోపించారు. రాయచోటి - మదనపల్లె ప్రాంతాల్లో నీటి సమస్య ఎక్కువగా ఉందని, గాలేరు - నగరి, అంద్రినీవా పథకాలపై జగన్ సర్కార్ శ్రద్ధ చూపలేదని ధ్వజమెత్తారు. కరవు మండలాల ప్రకటనలో వైసిపికి అనుకూలంగా ఉన్న మండలాలు మాత్రమే ప్రకటించారని ఆరోపించారు. అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి రెండేళ్లు కావస్తున్నా పట్టించుకోకపోవడం దారుణమని మండి పడ్డారు. సొంత జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటుకు కూడా జగన్ చిత్తశుద్ధితో పని చేయలేదని విమర్శించారు. అనంతరం పార్టీ నాయకులు క్షేత్రస్థాయిలో పటిష్టం చేసేందుకు కృషి చేయాలని కోరారు. అంతకుముందు పురంధరేశ్వరి బోయనపల్లెలో చేనేత కార్మికుల సమస్యలను పరిశీలించారు. చేనేత కార్మికులను ఆదుకోవడంలో జగన్ ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు. బోయనపల్లె నుంచి సాయి లోకేష్ ఆధ్వర్యంలో జరిగిన భారీ ర్యాలీలో ఆమె పాల్గొన్నారు. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అల్లూరి సీతారామరాజు విగ్రహా నికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి ఆది నారాయణరెడ్డి, బిజెపి జిల్లా ఇన్‌ఛార్జి చంద్రమౌళి, రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు, అసెంబ్లి ఇన్‌ఛార్జి పోతుగుంట రమేష్‌నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి పిండిబోయిన క్రిష్ణయాదవ్, మాజీ జాతీయ కార్యవర్గ సభ్యులు పోతు గుంట నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి సురేష్‌రాజు, మైనార్టీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షబ్బీర్‌అహ్మద్, పార్టీ నాయకులు పంతల సురేష్, రఘురామిరెడ్డి, సునీత నారాయణ, ధీరజ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అటకెక్కిన రాజంపేట

# పట్టణ బ్యూటిఫికేషన్.. !

**తామున్న ప్రాంతాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తారని ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటారు ప్రజలు.. ప్రజల ఆశలకు తగ్గట్లు ప్రజాప్రతినిధులు పనితీరు ప్రతిబింబించినప్పడే ప్రజల మన్ననలుంటాయి.. డివిజన్, పార్లమెంటు, మున్సిపల్ కేంద్రం రాజంపేట.. అయితే అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే.. అభివృద్ధికి సంబంధించి రెండు దశాబ్దాలుగా సర్వేతోనే సరి.. సర్వే నివేదికలు ప్రభుత్వానికి అందినా ప్రయోజనం శూన్యం.. మొత్తానికి రాజంపేట పట్టణ బ్యూటిఫికేషన్ అటకెక్కిన వైనంపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం..**

- **ఒకటిన్నర దశాబ్దం క్రితమే వివిధ శాఖలతో సర్వే**
- **ప్రభుత్వానికీ చేరిన సర్వే నివేదికలు**
- **పట్టణ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే**



అన్నమయ్య ప్రతినిధి -ప్రభాతవార్త

డివిజన్, పార్లమెంటు కేంద్రమైన రాజంపేట పట్టణాన్ని అందంగా తీర్చిదిద్దేందుకు వివిధ శాఖల అధికార్లతో ఒకటిన్నర దశాబ్దం క్రితమే సర్వే పూర్తయ్యింది. అప్పట్లో ఈ సర్వే నివేదికలు ప్రభుత్వానికి కూడా పంపించడం జరిగింది. కారణాలు ఏమైనా పట్టణ బ్యూటిఫికేషన్ పనులు మాత్రం ఇప్పటివరకు ప్రారంభం కాలేదు. అసలు బ్యూటిఫికేషన్‌కు నాడు చేయించిన సర్వే నివేదిక అసలు ప్రభుత్వం వద్ద ఉందా? అటకెక్కిందా? ఇందుకు సంబంధించి పనులు ఏఏ స్థాయిల్లో ఉన్నాయి? ఇందుకు సంబంధించి నిధులు మాట ఏమిటి తదితర అంశాలకు సంబంధించి ప్రస్తుతం అతీగతీ లేదు. పట్టణంలో అత్యంత కూడలి ప్రాంతమైన పాత బస్టాండు అభివృద్ధి పరిచే విషయంలో తగు ప్రాధాన్యత ఇచ్చేందుకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో భారీగానే ప్రతిపాదనలు సిద్ధం చేయించారు. పాత బస్టాండు నాలుగు కూడళ్ల వద్ద అందంగా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలను కూడా అధికార్లు అన్ని కోణాల్లో పరిశీలించి ప్రతిపాదనలు పూర్తిచేశారు. అప్పట్లో నిధులు కూడా మంజూరైనట్టు తెలుస్తోంది. ఇకపోతే పట్టణమంతా అవసరమైన చోట డివైడర్లను ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయించారు. డివైడర్ల వరకు పట్టణంలో చాలా వరకు పనులు పూర్తయ్యాయి. పాత బస్టాండుకు బ్యూటిపికేషన్ చేసే సమయంలో ప్రయాణీకులు ఎదుర్కొం టున్న సమస్యలను కూడా అధికార్లు దృష్టిలో పెట్టుకొని మరీ ప్రతిపాదనలు రూపొందించడంలో జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది. ఈ కూడలిలో రాయచోటి, కడప వైపు మాత్రం బస్‌షెల్టర్స్ ఏర్పాటు చేశారు. ఈ షెల్టర్స్ ప్రయాణీకుల సంఖ్యలో 10శాతానికి కూడా సరిపోవు. వీటిని ప్రయాణీకుల సంఖ్యకు తగ్గట్టు విస్తరించాల్సి ఉంది. ఇకపోతే తిరుపతి, నెల్లూరుల వైపు వెళ్ళే మార్గంలో అసలు బస్‌షెల్టర్స్ లేవు. పట్టణాన్ని బ్యూటిపికేషన్ చేసేందుకు వీలుగా ఆర్ అండ్ బి, ఎలక్ట్రికల్, రెవిన్యూ, పంచాయితీ, టెలీకం తదితర శాఖల సమస్యలను కూడా సర్వేలో పరిశీలించి మరీ నిర్ణయాలు తీసుకున్నారు. పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు జరిగినా పలు చోట్ల విద్యుత్తు స్థంభాలు రోడ్డు మధ్యలోనే ఉన్నందున వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. కనుక ఈ విద్యుత్తు స్థంభాలను రోడ్డు చివరకు మార్చేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని నిర్ణయించినా ఈ పనులు కూడా చాలాచోట్ల అమలుకు నోచుకోకపోవడం దురదృష్టకరం. ఇకపోతే ఆక్రమణల కారణంగా కూడా పట్టణంలో ప్రధాన పోస్టాఫీసు నుండి పాత బస్టాందు వరకు సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. ప్రధాన రహదారిని విస్తరించినా ప్రధాన పోస్టాఫీసు నుండి పాత బస్టాండు వరకు పాత పద్దతిలోనే విస్తరించకుండా అలాగే ఉంచేశారు. దీంతో నిత్యం ఇక్కడ ట్రాఫిక్ సమస్యలు జఠిలంగా మారుతున్నాయి. ప్రధాన రహదారిలో కొన్నేళ్ల క్రితం ఆక్రమణలు తొలగింపు ప్రక్రియలో అపశృతులు దొర్లడంతో పట్టణ బ్యూటిఫికేషన్‌కు సంబంధించి పనుల్లో వేగం మందగించేందుకు కారణాలుగా ఆరోపణలున్నాయి. ముఖ్యంగా వందలాది గ్రామాల నుండి నిత్యం రాకపోకలు సాగిస్తున్న పాత బస్టాందును అభివృద్ధి చేసే విషయంలో ప్రయాణీకులు పడుతున్న సమస్యలను కూడా పరిగణనలోకి తీసుకొని బస్ షెల్టర్స్ లేని తిరుపతి, నెల్లూరు. వైపు వెళ్లే ప్రయాణీకులకు బస్ షెల్టర్స్ నిర్మాణం జరిపి ప్రయాణీకుల సౌకర్యార్థం అత్యాధునికంగా జరపాల్సి ఉంది. నాలుగు వైపులా వెళ్ళే ప్రయాణీకుల సౌకర్యార్థం అత్యాధునికంగా మరుగుదొడ్ల నిర్మాణం, మంచినీటి వసతులు కల్పించడం అవసరం. కొంతవరకు కూలింగ్ మినరల్ వాటర్ వసతిని ఈ కూడలి వద్ద ఏర్పాటు చేసినా వేలాదిమంది ప్రయాణీకులకు మినరల్ వసతి సరిపోవడం లేదన్న ఆరోపణలున్నాయి. రాజంపేట పట్టణంలో విశాలమైన ఆర్టీసి బస్టాండు ఉన్నప్పటికి ఇది గ్రామీణ ప్రాంతాల ప్రయాణీకులకు అనుకూలంగా లేదు. రాజంపేట ఆర్టీసి డిపో నుండి వెళ్ళే ప్రతి బస్సు పాత బస్టాండులోని నాలుగురోడ్ల కూడళ్ల నుండే వెళ్ళాల్సి ఉండడంతో ఇక్కడి నుండే ప్రయాణీకులు తమ గ్రామాలకు రాకపోకలు సాగించడం అలవాటు చేసుకొని ఉన్నారు. ఈ పరిస్థితిలో పాత బస్టాండును అభి వృద్ధి చేసే విషయంలో అప్పట్లో అధికార్లు రూపొందించిన ప్రతిపాదదనలు సకాలంలో ఇపటికైనా పూర్తి చేసేందుకు అవసర మైన చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది. పట్టణ బ్యూటిఫికేషన్ పనులకు సంబంధించి రూపొందించిన సర్వే నివేదికల ఆధారంగా ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించి పనులు చేపట్టాలని అన్నివర్గాల ప్రజలు ఇక్కడి ప్రజాప్రతి నిధులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అభివృద్ధికి సోపానాలు

# గ్రామ, వార్డు సచివాలయాలు

### కలెక్టర్ గిరీష, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



గాలివీడు, నవంబర్ 2(ప్రభాతవార్త):

అభివృద్ధికి సోపానాలు గ్రామ, వార్డు సచివాలయాలు అని అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్, రాయచోటి ఎమ్మెల్యే జి.శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గోరాన్‌చెరువు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రం, వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్, డిజిటల్ లైబ్రరీ, జగనన్న పాల వెల్లువ భవనాల సముదాయం, గాలివీడు రైతు భరోసా కేంద్రాలు, నూలివీడు రైతు గోడౌన్, పందికుంట గ్రామ సచివాలయాలను వారు ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్ ఏర్పాటు చేసిన గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ చారిత్రాత్మకంగా నిలుస్తున్నాయన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ ప్రజల ముంగిటకే సేవలు అందిస్తూ భరోసానిస్తోందన్నారు. సచివాలయ అధికారులు, సిబ్బంది, వాలంటీర్లు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా పనిచేయాలన్నారు. సచివాలయ అధికారులు, సిబ్బంది, వాలంటీర్లు చిత్తశుద్ధితో పనిచేసి ప్రజల మన్ననలను పొందాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలను తిప్పుకోకుండా పనులను చేయాలని ఆయన ఆదేశించారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఆసరా కలుగుతుందన్నారు. రైతులకు అన్ని సేవలు వైఎస్ఆర్ రైతు భరోసాకేంద్రాలలో లభిస్తున్నాయన్నారు. ఇందులో కియాస్క్, టివి, లైబ్రరీలు ఉంటాయని రైతన్నలకు కావాల్సిన సమాచారం పొందవచ్చన్నారు. విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహా రక మందులను ఇక్కడ నుండే ఆర్డర్ చేసుకున్న 48 గంటల్లో పొందుచున్నారన్నారు. విత్తన పంపిణీ గ్రామ స్థాయిలోనే జరుగుతుందని పంటసాగు వివరాల నమోదును రైతు భరోసాకేంద్రాల ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. గోరాన్‌చెరువు గ్రామంలోని వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్ నూతన భవనం ప్రారంభంలో వారు మాట్లాడుతూ ప్రాదమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు గ్రామంలోనే వైద్యసేవలు అందుబాటులో ఉండేలా ప్రతీ 2500 జనాభాకు వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఇందులో బీఎస్సీ నర్సింగ్ అర్హత కలిగిన మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్లను నియమించారన్నారు. ఈ క్లినిక్‌లో 12 రకాల వైద్యసేవలు అందించడంతో పాటు 14 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. 65 రకాల మందులతో పాటు 67 రకాల బేసిక్ మెడికల్ ఎక్విప్‌మెంట్ అందుబాటులో ఉంటుందన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా ఇంటి వద్దకే నాణ్యమైన వైద్యాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలతో ప్రజల చెంతకే వైద్యం అందుతోందన్నారు. రూ.17.57 లక్షలతో నిర్మించిన డిజిటల్ లైబ్రరీ ద్వారా యువత, ఉద్యోగులకు వరంగా డిజిటల్ లైబ్రరీలు మారుతున్నాయన్నారు. ప్రతి డిజిటల్ లైబ్రరీలో డెస్కటాప్, యూపీఎస్, ఇంటర్నెట్ కనెక్షన్‌తో పాటు డెస్కటాప్ టేబుల్స్, సిస్టం చెయిర్స్, ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు, ఐరన్ రాక్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ ఖాదర్‌మోద్దీన్(ఎస్‌కే), వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల నాగభూషణ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కర్నపు విశ్వనాథరెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్ వేదమూర్తిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ నల్లాబత్తుని వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ గాలి శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ చిన్నరెడ్డి, సర్పంచ్‌లు లక్ష్మీదేవమ్మ, దీప్తి, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి అమరనాథ్‌రెడ్డి, సర్పంచులు ఉమాపతిరెడ్డి, ఉమా ప్రభాకర్, జానకమ్మ, కేశవరెడ్డి, సచివాలయ కన్వీనర్‌లు వెంకటాద్రి, బ్రహ్మానందరెడ్డి, సుబ్బారెడ్డి, వైకాపా నాయకులు వేణుగోపాల్, భానుమూర్తిరెడ్డి, వెంకటశివారెడ్డి, నిజాముద్దీన్, పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.1,215 కోట్లతో అభివృద్ధి పనులు

### ఎమ్మెల్యే మేడా వెంకటమల్లికార్జునరెడ్డి



ఒంటిమిట్ట నవంబర్ 2 ప్రబాతవార్త

రాజంపేట నిమెజకవర్గంలో దాదాపు 1215 కోట్లుతో ఖర్చు చేసి ఆభివృద్ది పనులు చేసినట్లు రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జునరెడ్డి తెలిపారు. గురువారం స్దానిక హరితా హోటల్‌లో వైకాపా ప్రజా ప్రతినిదులతో సచివాలయం కన్వీరర్‌తో గృహ సాదరులతో జగన్ ఎందుకు కావాలో కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజంపేట ఎమ్మెల్యేతో పాటు జెడ్‌పి చైర్మన్ ఆకేపాటి ఆమర్‌నాద్‌రెడ్డి ముఖ్య ఆతిదిగా విచ్చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ నియెజకవర్గంలో దాదాపు రూ. 1215 కోట్లు ఖర్చు చేసిన ఘనత మన ముఖ్య మంత్రి జగన్‌మెహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల్లో 98శాతం నెరవేర్చా రన్నారు. నవరత్నాలు పదకాలను ప్రవేశ పెట్టి ఆమ్మవడి,జగనన్న విద్యాదీవన, వసతి దీవెన,చేయూత,పెన్షన్‌లు, ఆసరా, రైతు బరోసా, నాదు-నేడు, పక్కాగృహాలు, పదకాలను ప్రవేశపెట్టారన్నారు.ఆనంతరం జెడ్‌పి చైర్మన్ ఆమర్‌నాద్‌రెడ్డి ప్రసంగించారు. కార్య క్రమంలో రాష్ట్ర డైరక్టర్‌లు ఆకే పాటి వేణుగోపాల్‌రెడ్డి, ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, మండల వైకాపా ఆద్యక్షుడు గజ్జల శ్రీనివాసులరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ రఘురాంరెడ్డి, వైస్‌ఎంపిపి గీతా, సర్పంచ్‌లు వెంకటరెడ్డి, ఒబుల్‌రెడ్డి, శివనారాయణ, శేఖర్‌రెడ్డి, టక్కోలి శివారెడ్డి, పన్నీరు చంద్రా, బాషా పాల్గోన్నారు.

# బుద్దిగా ఉండండి.. లేదంటే తాట తీస్తా

### - ట్రబుల్ మాంగర్లకు, బ్యాడ్ క్యారెక్టర్ గలవారికి ఇదే ఫైనల్ వార్నింగ్

### - జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ హెచ్చరిక

కడప క్రైం, నవంబరు 2, ప్రభాతవార్త



గతంలో ఏం జరిగిందో నాకు తెలియదు.. పద్ధతి మార్చుకోండి.. ఇదే ఫైనల్ వార్నింగ్.. కాదని తప్పిదాలు చేస్తే తాట తీస్తా అని జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ చెడు నడత కలిగిన వారికి, ట్రబుల్ మాంగర్లను హెచ్చరించారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో గురువారం నగరంలోని డీటీసీలో కడప సబ్ డివిజన్ పరిధిలోని చెడు నడత కలిగిన వారికి, ట్రబుల్ మాంగర్లకు ఎస్పీ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మీ కదలికలపై పోలీసు నిఘా ఉంటుందన్నారు, నిఘా ఉంచేందుకు ప్రత్యేకంగా గ్రామ, వార్డు స్థాయిలో పోలీసు సిబ్బంది మీ కదలికలను నోట్ చేస్తుంటారన్నారు. ఈ విషయాన్ని గమనించి ఒళ్లు దగ్గర పెట్టుకొని తమ ప్రవర్తనను మార్చుకోవాలన్నారు. దందాలు, పంచాయతీలు మానుకోవాలన్నారు. ఇకపై ఏదైనా నేరం చేసినా, చేయించినా భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ప్రతి వారం విధిగా పోలీసు స్టేషన్‌లో హాజరు వేయించుకోవడంతో పాటు అసాంఘిక శక్తులు, కార్యక్రమాలపై సమా చారం అందించాలన్నారు. లేనిపక్షంలో ఆయా ప్రాంతాల్లో జరిగే నేరాలకు అక్కడున్న బ్యాడ్ క్యారెక్టర్ వవారు, ట్రయల్ మాంగర్లు నైతిక బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రజా జీవనానికి, శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే దండన తప్పదన్నారు. భవిష్యత్తులో ఎటువంటి చెడు పనులకు పాల్పడకుండా మీ బంధువులు తరుపున, పెద్దల నుంచి పూచీ ఇస్తూ పోలీసు శాఖకు బాండ్లు ఇవ్వాలని ఎస్పీ ఆదేశించారు. అన్ని సబ్ డివిజన్ల పరిధిలో తన ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ట్రబుల్ మాంగర్లకు, చెడు నడత గల వారికి కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కడప డీఎస్పీ ఎండీ షరీఫ్, ఫ్యాక్షన్ జోన్ డీఎస్పీ ఈ బాలస్వామిరెడ్డి, కడప సబ్ డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# తన భర్తను హత్య చేసేందుకు కుట్ర

### - వివేకా కేసులో అప్రూవర్ దస్తగిరి భార్య ఆందోళన

కడప క్రైం, నవంబరు 2, ప్రభాతవార్త

మొద్దు శీనులాగా తన భర్తను జైల్లో హత్య చేసేందుకు కుట్ర జరుగుతోందని మాజీ మంత్రి వైఎస్.వివేకా హత్య కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి భార్య షభానా తన ఆవేదన వ్యక్తం చేసింది. దస్తగిరిపై పోలీసులు అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేశారని ఆరోపించారు. తన భర్త అప్రూవర్‌గా మారినప్పటి నుంచి పగ పెంచుకున్న కడప ఎంపీ అవినాష్‌రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే సుదీర్‌రెడ్డిలు అక్రమంగా ఎస్సీ ఎస్టీ కేసులు బనాయించారని ఆరోపించారు. తన భర్తను ఏదో ఒక కేసులో అక్రమంగా ఇరికించి జైల్లో హత్య చేసేందుకు కుట్ర పన్నుతున్నారని ఆమె ఆరోపించారు. ఇటీవల కాలంలో తన భర్త ఏ పంచాయతీలకు వెళ్లడం లేదని ఒక వేళ ఆయన వెళ్తే కచ్చితంగా కేసులు నమోదు చేస్తారన్న నేపథ్యంలో ఇలాంటి వాటికి దూరంగా ఉన్నారన్నారు. అయితే తమ సమీప బంధువు అయిన అమ్మాయి విషయమై మాట్లాడేందుకు ఎర్రగుంట్ల పీఎస్‌కు వెళ్లిన దస్తగిరిపై పోలీసులు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి అక్రమంగా జైలుకు తరలించారన్నారు. ఇప్పటికే దస్తగిరిపై శ్రీకాళహస్తి, వేముల, తొండూరు తదితర ప్రాంతాల్లో చాలా కేసులు పెట్టారని తెలిపారు. కానీ తన భర్తను జైల్లో ఎక్కడ హతమారుస్తారో అని భయంగా ఉందని ఆందోళన చెందారు. తన భర్తకు ఎలాంటి ప్రాణ హాని జరిగినా ఎంపీ అవినాష్‌రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిలే కారణమని ఆమె తెలిపారు.

## బంకపాళెంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### బద్వేలు ఎమ్మెల్యే సుధ



బద్వేలు అర్బన్, నవంబర్ 2 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని 34వ వార్డు బంకపాళెంలో వార్డు కౌని ్సలర్ పూని పర్తి ఉమ, వార్డు ఇన్‌చార్జి అనిల్‌కుమార్ రాజు ఆధ్వర్యంలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధ పాల్గొని ఇంటింటికి అక్కడి సమస్యలను తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలియ జేసి, చిన్న చిన్న సమస్యలు ఏవైనా ఉన్నట్ల యితే తనతోపాటు వచ్చిన సచివా లయ సిబ్బందితో చర్చించి ఆ సమస్యలను పరిష్కరించారు. ప్రతి ఇంటికి ఏ మేర లబ్ధిపొందారో తెలియజేసి, గత ప్రభుత్వానికి , వైసీపీ ప్రభు త్వానికి తేడాలను వివరించారు. రానున్న ఎన్నికలలో వైసీపీని భారీ మెజార్టీతో గెలిపించుకుని అభి వృద్ధికి బాటలు వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు సుందర రామిరెడ్డి, శ్రీనివాస యాదవ్, రమేష్‌బాబు, తోట నాగేశ్వరరావు, గోగుల ప్రసా ద్, డాక్టర్ శ్రీను, గోగుల నరసింహ, శివ గోపాల్‌రెడ్డి, రామ సుబ్బారెడ్డి, సిద్ద య్య, గోపిరెడ్డి, ఆనందరాజు, బలరామిరెడ్డి,

## కోదండరామున్ని దర్శించుకున్న రాంప్రసాద్‌రెడ్డి



ఒంటిమిట్ట నవంబర్2ప్రబాతవార్త

స్దానిక కోదండరామాలయాన్ని రాయచోటి తెలుగు దేశం పార్టీ నాయకులు రాంప్రసాద్‌రెడ్డి సందర్శించారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు శ్రావన్‌కుమార్,రాఘవాచార్యులు ఆయనకు స్వాగతం పలికారు. ఆయన స్వామి వారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం ఆయన మటా ్లడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విడుదల కావడంతో కోదండరామునికి ప్రత్యేక్క పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఆంతకు ముందుగా రాంప్రసాద్‌రెడ్డికి రాష్ట్ర కల్లుగీత కార్మికులు కార్పెరేషన్ మాజీ డైరక్టర్ కోమరా వెంకటనరసయ్య ఘనంగా స్వాగతం పలికారు. తరువాత ఆయనకు బారీ గజ మాల వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చలమయ్య యాదవ్, వినోద్‌రెడ్డి,బాలకృష్ణ పాల్గోన్నారు.

## ఆలయ పున: నిర్మాణం కోసం సహకరించండి



కడప కార్పొరేషన్, నవంబరు 2, ప్రభాతవార్త

కడప నగరంలోని మాసాపేటలో ఉన్న పురాతనమైన శ్రీసీతారాముల, శివాలయం ఆలయాల తొలగింపుపై కొంత మంది అసత్య ప్రచారం చేయడం తగదని ఆలయ కమిటీ ధర్మకర్త గున్న గంగాదర్, ఆలయ కమిటీ గౌరవ సలహా దారులు చిగురుపాటి త్యాగరాజులు అన్నారు. గురువారం స్థానిక మాసాపేటలోని శ్రీసీతారాముల దేవాలయం వద్ద విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో ఆలయం పునర్ నిర్మాణం కోసం స్థానికులకు పట్టాలు ఇప్పించడం వంటివి కమిటీ సభ్యులుగా తాము చేస్తామని పేర్కొన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యసాయి ప్రవీణ్‌చంద్ స్థానికులకు, ఆలయ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తున్నారన్నారు. ఆలయ స్థల ఆక్రమణదారులు విద్వేషాలను రెచ్చ గొడుతున్నారని ఆరోపించారు. ఆక్రమించిన స్థలాలను అనుభవించేందుకు ఆలయ పునర్నిర్మాణాన్ని అడ్డుకుంటున్నారని ఆరోపించారు. రోడ్డు విస్తరణలు భాగంగా స్థలాలు పోయిన వారికి, ఆలయ పునర్నిర్మాణానికి కమిషనర్ సహకరిస్తున్నారని 54 సెంట్లు ఆలయ స్థలాన్ని స్వాధీనం చేసుకొని అభివృద్ధి చేసేందుకు రూ.30లక్షలు మంజూరు చేసిన కమిషనర్‌ను అభినందించారు. ఎండోమెంట్, సీడీఎం కార్యాలయానికి లేఖలు వచ్చేలా కృషి చేశారని చెప్పారు. ఇళ్ల పట్టాలు ఇస్తామని డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, మేయర్ సురేష్‌బాబులు మున్సిపల్ సమావేశంలో చెప్పారని గుర్తు చేశారు. ఆలయ స్తలాన్ని ఆక్రమించిన వారి నుంచి స్వాధీనం చేసుకొని పునర్‌నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు. ఆక్రమణలను తొలగిస్తుంటే ఆలయాన్ని తొలగిస్తున్నారంటూ దుష్ప్రచారాలు చేసు ్నా రని ఆరోపించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ముగిసిన అమృత కలశ యాత్ర



మైదుకూరు నవంబర్ 2, ప్రభాతవార్త

ఆజాదీకా అమృత మహెూత్సవాల్లోని మెరి మిట్టి- మెరా దేశ్ కార్యక్రమంలో భాగంగా చివరి ఘట్టమైన, అమృత కలశ" ఢిల్లీ యాత్ర విజయవంతమైనది. ఈ సందర్భంగా ఉమ్మడి కడప జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీల పరిధిలో సేకరించిన మట్టితో కూడిన "అమృత కలశాల"తో కూడిన 65 మంది బృందంతో కడప నుండి ప్రత్యేక రైళ్లు నందు న్యూఢిల్లీకి బయలుదేరి ఢిల్లీలో జాతీయ జెండాలు చేత పట్టి వందే మాతరం అనే నినాదాలతో "కర్తవ్య పద్" నందు అమృత కలశాలను సమర్పించడం జరిగింది. ఢిల్లీలో రెండు రోజులపాటు జరిగిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం దేశ ప్రధాని "నరేంద్ర మోడీ" జాతీయ ఉద్దేశించి ప్రసంగించడం జరిగింది అందరి లోను దేశభక్తిని పెంపొందించేలా మోడి ప్రసంగం అందరిని ఆకట్టుకుంది. ఈ ఢిల్లీ యాత్ర కార్యక్రమానికి మైదుకూరుకి చెందిన వాగ్దాడం శివశంకర్, మూలపాక నాగేశ్వర్ రెడ్డి, పులివెందులకు చెందిన రాజు ఉమ్మడి కడప జిల్లా నుండి ఢిల్లీకి బయలుదేరిన 65 మంది బృందానికి నోడల్ ఆఫీసర్లుగా వ్యవహరించడం జరిగింది. దేశంలోని వివిధ రాష్ట్రాల నలుమూలలో నుండి లక్షల సంఖ్యలో పాల్గొన్న కార్యక్రమానికి తాము పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని ఇలాంటి కార్యక్రమానికి పాల్గొనడానికి అవకాశం కల్పించిన కడప జిల్లా నెహ్రూ కేంద్ర యువ అధికారి మణికంఠకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు.

## పెద్ద దర్గాలో మొక్కులు తీర్చుకున్న టీడీపీ నాయకులు



కడప వైద్యవిభాగం, నవంబరు 2, ప్రభాతవార్త

తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుకు బెయిల్ రావాలని పెద్ద దర్గాలో పూజలు చేశామని పెద్ద దర్గా స్వామి దీవెనలతో మా నాయకులు బెయిల్‌పై విడుదలైన సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశామని తెదేపా కడప నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు, సీనియర్ నాయకులు ఆలంఖాన్‌పల్లె లక్ష్మిరెడ్డి, సీనియర్ నాయకులు దుర్గాప్రసాద్, యువ నాయకులు మన్‌మోహన్‌రెడ్డిలు తెలిపారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ మా నాయకులు ఆరోగ్యంగా త్వరగా కుదుటపడాలని అమీన్‌పీర్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించామన్నారు ఆరోగ్య సమస్యలను అధిగమించాలని ప్రార్థన చేశామన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చి చంద్రబాబు సీఎం కావడం ఖాయమన్నారు. జగన్ ప్రభుత్వంతో ప్రజలు అతలాకుతలం అయ్యారని ఏపీ అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే సీఎంగా చంద్రబాబు రావాల్సిందే అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, తెలుగు యువత అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, నాయకులు ఓబుల్‌రెడ్డి, నబీకోట శీను, మామిళ్ల శివ, గంధం లక్ష్మణ్, జయ రామిరెడ్డి, ఉక్కాయపల్లి రాజు, రెహమాన్, ఇమ్రాన్, అలీ, హరినాథ్‌రెడ్డి, రాయల్ కరీముల్లా, ఇప్పర్ల నాగేంద్ర నాయుడు, మీనాక్షి, స్వర్ణలత, మన్నూరు సురేష్, చిప్పగిరి శీను పాల్గొన్నారు.

## ఆకాశమే హద్దుగా ఏపీఎండీసీ గనిలోని వేస్ట్ డంపింగ్

### - గని కొన్ని నెలల్లో ఖాళీ కాబోతుందా



ఓబులవారిపల్లె, నవంబరు 2, ప్రభాతవార్త

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మంగంపేట ఏపీఎండీసీ గనిలోని వేస్ట్ డంపింగ్ రోజు రోజుకు ఆకాశమే హద్దుగా త్రివేణి కంపెనీ యాజమాన్యం నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి ఎక్కువ ఎత్తున వేస్ట్ నల్లరాయిని వేస్ట్ మట్టిని పోస్తోందని ఆరోపణలున్నాయి. కొందరికి పరిహారంలో సవతి ప్రేమను చూపిస్తూ మరి కొందరికి అందలమెక్కిస్తూ పరిహారం ఎక్కువ ఇస్తున్నారని రైతులు ఆరోపిస్తు న్నారు. అధికారులు ఆదేశాల మేరకు టార్గెట్‌కు తగ్గట్లు అంతకుమించి సండే, మండే, రాత్రి పగలు తేడా లేకుండా గనిలోని ముగ్గురాయిని ఉత్పత్తి చేయడంతో ముగ్గురాయి రాబోయే మూడు సంవత్సరాలలో ఖాళీ కాబోతోందని ప్రచారం జోరుగా సాగుతోంది. అయినా ఏమాత్రం తగ్గకుండా ఉత్పత్తిని పెంచుతూ అంతా మా ఇష్టం అన్న చందంగా ఏపీఎండీసీ అధికారులు పనులు సాగిస్తూ త్రివేణి కంపెనీ వారి ఆదేశాల మేరకు టార్గెట్‌ను పూర్తి చేస్తోందని పలువురు కార్మిక నాయకులు ఆరోపిస్తున్నారు. ఆ గని ఖాళీ అయితే వందల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉందని అందువల్ల పుల్లరిన్ ఖనిజాన్ని వెలికి తీసి అలాగే ముగ్గ రాయి ఉన్న ప్రాంతం వైపు పరిశీలనలు జరిపి ముగ్గురాయి భావితరాల ప్రజలకు, జీవనోపాధి కల్పించే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఇటు గ్రామస్థులు, ఏపీఎండీసీ కార్మికులు, కార్మి నాయకులు, ఆర్థిక విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## రేపు ఉచిత మెగా కంటి వైద్య శిబిరం




కడప నవంబర్ 2, ప్రభాతవార్త

కడప, కె ఎస్ ఆర్ ఎమ్ ఇంజనీరింగ్ కళాశాలలో, కందుల గ్రూప్ విద్యా సంస్థల అధిపతి కీ.శే. కందుల శివానంద రెడ్డి 3వ వర్ధంతిని పురస్కరించుకొని నవంబర్ 4వ తేదీ శనివారం నాడు కళాశాల ప్రాంగణంలోఎన్ ఎస్ ఎస్ విభాగం, భారతీ కంటి హాస్పిటల్ (కడప) వారు ఉచిత కంటి పరీక్షలు, భోగా పార్వతమ్మ , (రిమ్స్ బ్లడ్ బ్యాంక్) వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత రక్త దాన శిబిరాన్ని కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) గారి అధ్యక్షతన, నిర్వ హించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) మాట్లాడుతూ కడప నగరం నుండి ప్రముఖ వైద్యులు డాక్టర్. స్వరూప రాణి, డాక్టర్ శివ తేజా రెడ్డి, డాక్టర్ హారికా రెడ్డి, రానున్నట్లు తెలియజేస్తూ ఈ ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోఎల్సిందిగా తెలియజేయడమైనది.

## మహిళా చైతన్యంతోనే మెరుగైన సమాజం



గోపవరం,నవంబర్ 2 ప్రభాతవార్త;

మహిళా చైతన్యంతోనే మెరుగైన సమాజం ఏర్పడుతుందని ఎపిఎం శివ ప్రసాద్ అన్నారు. స్దానిక మహిళా మండల సమైఖ్య సభా భవనంలో గురువారం ప్రత్యేక సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధా నంగా విద్యా వ్యవస్దలో మహిళలు ఉన్నత శిఖరాలకు చేరుకోవడం వల్ల మెరుగైన సమాజం ఏర్పడుతుందన్నారు. అనంతరం మహిళా గ్రూపు లీడర్లకు పలు అంశాలపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించరు. గ్రూపు లీడర్లు వారి భాద్యతను సక్రమంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఆ యా గ్రామాల లీడర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్దేశపూర్వకంగానే బెనర్జీపై హత్యాయత్నం

### మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఖాజా మొహిద్దీన్



ప్రొద్దుటూరు నవంబర్ 2, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పట్టణంలోని వైసీపీ కార్యకర్త బెనర్జీ పై అత్యా యత్నం ఉద్దేశ పూర్వకంగానే జరిగిం దని ఆకస్మికం కాదని మున్సిపల్ వైస్ చైర్మన్ సిఎస్ ఖాజా మొహిద్దీన్ స్పష్టం చేశారు. గురువారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాలుగు రోజుల క్రితం పట్ట ణంలో జరిగిన సంఘటనపై ప్రతిపక్ష పార్టీ పెద్దలు పలు రకాల వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. రాజకీయ పార్టీ నాయకుడైన జరిగిన ఘటనలు పునరావృతం కాకుండా ఖండించాల్సిన అవసరం ఉందన్నారు ప్రతిపక్ష నాయకులు జరిగిన సంఘటనను అనుకోకుండా జరిగిన సంఘటన అని వ్యాఖ్యలు చేయడానికి ఆయన తీవ్రంగా ఖండించారు. హత్యాయత్నానికి పాల్పడిన భరత్ రెడ్డి రాము టిడిపికి చెందిన వారని బెనర్జీ వైసీపీ కావడంతోనే జరిగిన సంఘటన ఆకస్మికం ఎలా అవుతుందని ప్రశ్నిం చారు. ఈ సంఘటన టిడిపి ఇన్చార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డి స్పష్టమవు తుందన్నారు. ఈ ఘటనకు ప్రవీణ్ కు సంబంధం లేదని మాట్లా డుతున్న ప్రతిపక్ష పెద్దలు పల్లేటి వారి ఘర్షణలో ఎమ్మెల్యేకు సంబంధం లేకపో యినా కేసులో ఎలా ఇరికించారని నిలదీశారు. నిజంగా ప్రవీణ్‌కు సంబంధం లేకపోతే ఎందుకు పరారయ్యారని ప్రశ్నించారు జగన్ రాక్షస పాలన అంటున్న ప్రతిపక్ష నేతలకు ఆయన ఘాటుగా సమాధానం ఇచ్చారు పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం సంక్షేమ పథ కాలు అమలు చేస్తే రాక్షస పాలన అవుతుందా అని ప్రశ్నించారు ప్రభుత్వంపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమన్నారు. వైసిపి కుటుంబంలో చిన్న విభే దాల వల్ల గతంలో బెనర్జీ మాతో వివరించిన తీరు తో ఒకటవ పట్టణ స్టేషన్లో ఫిర్యా దు చేసిన మాట వాస్తవం అన్నారు కానీ నందం సుబ్బయ్యను హతమార్చినట్లే హతమార్స్తామని చెప్పలేదన్నారు. ప్రతిసారి ఫిర్యాదు పై మాట్లాడడం ప్రతిపక్షాలకు సమంజసం కాదన్నారు వాజ్పేయి నగరవాసులకు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఇంటి పట్టాలు మంజూరు చేసి ఇళ్ల నిర్మాణం చేపట్టారన్నారు. 6 లక్షల ఖర్చుతో వారికి భోజన సదుపాయం కూడా కల్పించిన ఘనత రాచమల్లుదే నన్నారు. ఈ సమావేశంలో కింగ్ బాషా పాల్గొన్నారు.

## డ్రైనేజీ కాలువ నిర్మాణానికి భూమి పూజ



ప్రొద్దుటూరు నవంబర్ 2, ప్రభాతవార్త

పట్టణ అభివృద్ధిలో భాగంగా గురువారం గాంధీ రోడ్డు లోని స్టేట్ బ్యాంక్ వద్ద నుండి బి జి ఆర్ సందు మోటు వరకు దాదాపు 20 లక్షల రూపా యలతో డ్రైనేజీ కాలువ నిర్మా ణానికి శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగ రాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షురాలు కోనేటి సునంద, 32వ వార్డ్ కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, 24వ వార్డ్ కౌన్సిలర్ కమల్ భాష, కోఆప్షన్ సభ్యుడు మల్లికార్జున యాదవ్, ముక్తి రామ లింగేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ పల్లెటి శంకర్ రెడ్డి, మొబైల్ జోన్ అధినేత జమాల్, మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య, మున్సిపల్ ఎంఈ సాయి కృష్ణ, ఏఈ ఉమ, వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ప్రవీణ్ అజ్ఞాతం వీడి నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలి

### కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్‌రెడ్డి



ప్రొద్దుటూరు నవంబర్ 2, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు నియోజకవర్గ టీడీ పీ ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి అజ్ఞాతం వీడి బెనర్జీపై దాడి విషయంలో తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలని 32వ వార్డు కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత నెల 28వ తేదీ వైసీపీ సామాజిక సాధికార బస్సు యాత్ర సందర్భంగా వైసీపీ దళిత నాయకుడు బెనర్జీ పై తెలుగు యువత పట్టణాధ్యక్షులు భరత్ రెడ్డి, టిడిపి నాయకుడు వాటర్ ప్లాంట్ రాము దాడి చేసిన నాటి నుండి ప్రవీణ్ అజ్ఞాతంలోకి వెళ్లారని, ఇది పలు అను మానాలకు తావిస్తోందని ప్రవీణ్ కుటుంబ సభ్యులు కూడా ప్రవీణ్‌కు సంబంధం లేదనే అంటున్నారని, అదే నిజమైతే వెంటనే ప్రవీణ్ అజ్ఞాతం వీడి నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలని సూచించారు. అజ్ఞాతంలోకి వెళ్లడం ఆయన రాజకీయ భవిష్యత్తుకు మంచిది కాదన్నారు.

## పదేళ్లుగా జగన్ ఉన్నది బెయిల్‌పైనే

### మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి



ప్రొద్దుటూరుఅర్బన్ నవంబర్ 2, ప్రభాతవార్త

గత 10 సంవత్సరాలుగా జగన్ వున్నది బెయిల్ పైనే అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి గుర్తుం చుకోవాలని మాజీ ఎమ్మెల్యే వరద రాజుల రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఆయన కార్యాలయంలో విలే ఖరులతో మాట్లాడుతూ చంద్రబాబునాయుడు బెయిల్ పై ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు విమర్శలు చేయ డం సరికాదన్నారు. వేల కొట్ల అవినీతి ఆరోపనలతో సిఎం జగన్మోహన్ రెడ్డి గతంలో 16 నెలలు జైలులో ఉన్నాడని, ప్రస్తుతం బెయిల్ పైనే బయట ఉన్నాడని, కేంద్రం దయాదాక్షిణ్యాలతో 10 సంవత్సరాల నుంచి జగన్మోహన్ రెడ్డి బెయిల్ పై వున్నాడని, కూతుర్లను చూసేందుకు వెళ్లాలన్న కోర్టు అనుమతి తీసుకుని వెళ్ళే విషయం ఎమ్మెల్యేకు గుర్తు లేదా అని ప్రశ్నించారు. దోపిడీ కోసమే వైసీపీ అధికారంలోకి వచ్చిందని, ఆ పనే చేస్తుందని, అధికారాన్ని అడ్డుపెట్టుకుని చంద్రబాబు పై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. మనిషి యొక్క జబ్బులను అవహేళన చెయ్యడం ఎమ్మెల్యే రాచమల్లుకు పద్దతి కాదని సూచిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘు రామిరెడ్డి, నాయకులు వద్ది బాలుడు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నకు చెబుదాం సద్వినియోగం చేసుకోండి

చాపాడు నవంబర్ 2, ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయము నందు నేడు జరగనున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల అధ్యక్షులు లక్ష్మయ్య తెలిపారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డీవోలు హాజరవుతారని, ప్రజలుతమ సమస్యలను అర్జీల ద్వారా అధికారులకు తెలియజేసి పరిష్కారం పొందవచ్చునని కోరారు.

## తహశీల్దార్ కార్యాలయం వద్ద సంచార జాతుల వారి ధర్నా



ప్రొద్దుటూరురూరల్ నవంబర్ 2, ప్రభాతవార్త

పట్టణంలోని మైదుకూరు రోడ్డు సుందరయ్య నగర్ లో సుమారు 12 ఎకరాల భూమిని 1980 సంవత్సరంలో సంచార జాతులకు చెందిన ఎరు కుల కులస్తులకు కేటాయించారు. ఈ మేరకు వారికి అసైన్మెంట్ పట్టా లు కూడా ఇచ్చారు. అయితే ఇటీవల ప్రొద్దుటూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని వైకాపా నేతలు ఆ భూములపై కన్నేసి తప్పుడు రికార్డులు సృష్టించి ఆ భూములను ఆక్రమించి లేఔట్లు కూడా వేసి అమ్మకానికి పెట్టారు. విషయం తెలిసిన సంచార జాతుల వారు బిజెపి ప్రొద్దుటూరు అసెంబ్లీ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులుని ఆశ్ర యించారు. సమాచారం సేకరించిన ఆయన ఈ అవినీతిలో పెద్దల హస్తం ఉందని, ఎరుకల కులస్తులకు అందించిన 12 ఎకరాల భూమిని కాజేసేందుకు పెద్ద ఎత్తున కుట్ర జరిగిందని గ్రహించి నిరసనగా గురువారం ప్రొద్దుటూరు పట్టణంలో సుమారు 500 మంది సంచార జాతుల వారితో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. గొర్రె శ్రీని వాసులు మాట్లాడుతూ సంచార జాతులైన ఎరుకుల కుల స్తులు ఎస్టీ కులాల కింద వస్తారని ఒక్కసారి వారికి భూములు కేటాయిస్తే వాటిని రద్దు చేసే అధికా రం కలెక్టర్ తప్ప ఎవరికీ లేదని వెల్లడించారు. ఒరిజినల్ అసైన్డా రులకు ఎలాంటి సమాచారం, నోటీసు ఇవ్వకుండా వారి భూములను ఎలా కాజేస్తారని రెవెన్యూ అధి కారులను ఆక్రమణ దారులను నిలదీశారు. కార్యక్రమంలో సంచార జాతుల బిజెపి రాష్ట్రఅధ్యక్షులు ఆరబోలు చంద్రశేఖర్, బిజెపి జిల్లా కార్యదర్శి ప్రొద్దుటూరు సుబ్రహ్మణ్యం ఎస్సీ మోర్చా కార్య వర్గ సభ్యుడు వెంక టేశ్వర్లు, ఓబిసి మోషే జిల్లా నాయకుడు శ్రీనివాసులు, మండల నాయకులు శరత్‌బాబు, భూషణం ప్రొద్దు టూరు రూరల్ మండలం నాయకుడు కొర్రపాటి కంబగిరి, రాజుపాలెం మండలం నాయకులు గోపు నరసింహులు, రామకృష్ణ, వద్ది వెంకటసుబ్బయ్య, రఫీ, నారాయణ స్వామి, సంచార జాతులు నాయకులు ఐ.రమణ, నాగేంద్ర, గంగాధర, చెన్నమ్మ, లచ్చక్క, నారాయణమ్మ, మహిళా మోర్చా నాయకులు మల్లేశ్వరమ్మ, సుప్రజా లావణ్య, సుబ్బులు పాల్గొన్నారు.

## 2వ రోజు బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ



ప్రొద్దుటూరు రూరల్ నవంబర్ 2, ప్రభాతవార్త

స్థానిక గోపవరం పంచాయతీ లోని ఆచార్య కాలనీలో ఇంటింటికీ వెళ్లి తెలుగు దేశం పార్టీ ప్రవేశ పెట్టిన మేనిఫెస్టోలోని మహాశక్తి, తల్లికి వంద నం, దీపంపథకం, ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత పథకం, బీసీ లకు రక్షణ చట్టం, ఇంటింటికీ మంచి నీరు, ఐదేళ్ళలో పేదల ఆదాయం రెట్టింపు పథకాలను వివరిస్తూ, జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం చేసే అరాచక పరిపాలనను ప్రజలకు తెలియజేస్తూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి చంద్ర బాబు నాయుడుని మళ్ళీ ముఖ్యమంత్రిని చేస్తే రాష్ట్రంలో అభివృద్ది - సంక్షేమం అనే కార్యకలాపాలు జరుగుతాయని తెలియజేస్తూ ప్రజల సమస్యలు తెలుసు కుం టూ తెలుగుదేశం ప్రభు త్వం వచ్చిన వెంటనే మీ సమస్యలు తీరుస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కార్య క్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సి పల్ చైర్మన్ ఆసం రఘు రామిరెడ్డి కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్దారెడ్డి నాగముని రెడ్డి రాజు పాలెం మాజీ మండల అధ్యక్షులు రామచంద్రరెడ్డి నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో నిర్వహించిన సమస్త ఆత్మల దినం

బద్వేలు,నవంబర్ 2 ప్రభాతవార్త;

భక్తి శ్రద్దలతో సమస్త ఆత్మల దినాన్ని గురువారం స్దానిక సిఎస్ఐ సెయింట పాల్ ఆలయంలో నిర్వ హించారు. అనంతరం సంఘ అభి ్షేక్త గురువు రెవ,నందం ఐజాక్, రెవ.ఆనంద కుమార్ అధ్యక్షతన జరి గిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆలయంలోని సమాదుల తోటలో సంఘ సభ్యులు కుటుంబీకులు బంధువులు వారి పితరులను స్మరించుకోవడం ఎంతో ముఖ్యమైన విషయం అన్నారు. మనల్ని విడిచి ప్రభు సన్నిదికి చేరిన పితరులు వారు చూపిన సుగుణాలు, ప్రేమ,లాంటి అంశాలు భావితరాలవారికి ఎంతో ఆదర్శ అన్నారు.ఈ కార్యక్రమాన్ని సంఘ సెక్రటరీ గోడ్డిటి ఎడ్వర్డ్,కోశాదికారి ఎం సునిల్ కుమార్, ప్రేమ్ స్వరాజ్ ఎన్ జ్యోతి, సిరంగి దేవానందం,మహిళా విభాగపు కార్యదర్శి జి ఆర్ జానకమ్మ, సత్తెనపల్లె సుజాతా ఆధ్వర్యంలో జరిగింది.

## కనుమ పోలేరమ్మ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



బ్రహ్మంగారిమఠం, నవంబర్ 2 ప్రభాతవార్త

జగద్గురువు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కందిమల్లాయ పల్లె లో స్థిరనివాసం ఏర్పరుచుకున్నాక అనారిగకులను నాగరికులుగా చేసే క్రమంలో గ్రామస్థులు బ్రహ్మంగారికి నిప్పుగాని, నీరుగాని ఇవ్వకూడదని గ్రామస్థులు తీర్మాణం చేయడంతో, ఆయన తన ఇంటిలోనే మంచినీటి కొరకు జింక కొమ్ముతో బావిని తవ్వుకున్నారు. అలాగే నిప్పుకోసం పోలేరమ్మను తన మహిమలతో పోలేరి నిప్పు తీసుకునిరా అనడంతో పోలేరమ్మ అక్కడికి వచ్చి నిప్పు ఇవ్వడంతో అప్పుడు గ్రామస్థులు ఈయన మహాయోగి, మహిమగల దేవుడని గ్రామస్థులు పూజించసాగారు. నిప్పు తెచ్చిన పోలేరమ్మను గ్రామ పొలిమేర దగ్గర ప్రతిష్టించారు. చాలా ఏళ్ల తర్వాత శిథిలా వస్థలో ఉన్న కొత్త గుడిని ఏర్పాటు చేశారు. అందులో కనుమ పోలేరమ్మ అమ్మవారిని ఈ నెల 17,18,19 తేదిలలో పున:ప్రతిష్టించాలని నిర్ణయించుకున్న ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేను పిలవడం జరిగింది.ఎమ్మెల్యే ఆహ్వానానికి ఆలయ ఫిట్‌పర్సన్ శంకర్ బాలాజీ ఆదేశాల మేరకు ఆలయ మేనేజర్ ఈశ్వరయ్యాచారి, పూర్వపు మఠాధిపతి కుమారుడు దత్తాత్రేయ స్వామివెళ్లి ఎమ్మెల్యేను ఆహ్వానించడం జరిగింది. అలాగే ఆయనతో పాటు ఎంపీపీ, జడ్పీటీసీ , ఇతర శాఖాధికారులకు ఆహ్వాన పత్రికను అందజేశారు.

## కార్మిక రైతాంగ విధానాలను తిప్పికొట్టండి

**– ఏఐటియుసి నాయకులు**



**మదనపల్లె, నవంబర్ 2 ప్రభాతవార్త :**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, రాష్ట్ర రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.రంగారెడ్డిలు కోరారు. గురువారం ఏఐటియుసి రైతుసంఘ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాల వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ నవంబర్ 28, 29వ తేదీల్లో విజయవాడలో మహాధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ ఈనెల 5న రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఉమ్మడిగా మదనపల్లెలో సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈసదస్సుకు ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి, కాటమయ్య పాల్గొంటారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించారన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు ఖాదర్‌బాషా, తిరుమల, అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

## అందరి ఆరోగ్యమే ముఖ్యమంత్రి ఆశయం



**రైల్వేకోడూరు రూరల్, నవంబరు 2 ప్రభాతవార్త:**

రాష్ట్రంలోని పేదలందరి బాగోగు ల కొరకు ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. గురువారం మండలంలోని ఐదో వా ర్డు నందు ఆరోగ్య సురక్ష కార్యక్రమా న్ని నిర్వహిం చారు. ఈ సందర్భ ంగా పాల్గొన్న ప్రజలనుద్దేశించి మాట్లాడు తూ ప్రతిఒక్కరి ఆరోగ్య భద్రత కొరకు ఈ కార్యక్రమాన్ని ముఖ్యమ ంత్రి ఏర్పాటు చేసి రాష్ట్రంలో ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకు మార్‌రెడ్డి, వైస్ ఎంపిపి రామి రెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, జడ్‌పిటిసి పాలెం కోట రత్నమ్మ, ఎంపిడిఓ జాషువా, తహశిల్దారు రామ్మోహన్, వైద్యులు రమేష్, సందీప్, ఆసియా, పలు వైసిపికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల ఇళ్ల తొలగింపు దారుణం

**– జైహిందుస్తాన్ ఎపార్టీ రాష్ట్ర అధ్యక్షులు గోవర్ధన్‌రెడ్డి**



**కడప వైద్యవిభాగం, నవంబరు 2, ప్రభాతవార్త:**

మాసాపేటలో రోడ్ల విస్తరణ పేరుతో పారిశుద్ధ్య కార్మికుల ఇళ్లను కూల డం, పురాతన ఆలయాలను తొలగించడం దారుణమని జైహిం దుస్తాన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గోవర్ధన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు నరేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల ఇల్లు తొలగింపునకు ప్రధాన కారణం అధికార ప్రజా ప్రతినిధులు అని విమర్శించారు. స్థానికంగా ఉండే నాయకులు స్వలాభం కోసం పని చేస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి తెలిసి, తెలియకుండా ఆయన అనుచరులు చేస్తున్న దురాగతాలను వెలికి తీస్తా మని హెచ్చరించారు. పారిశుద్ధ్య కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బాధితులు గోవిం దమ్మ, లక్ష్మీదేవి, గౌరీ పాల్గొన్నారు.

## నేడు కలికిరికి జిల్లా కలెక్టర్ రాక

**కలికిరి, నవంబరు 2, ప్రభాతవార్త:**

అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష శుక్రవారం కలికిరి విచ్చేస్తున్నట్లు తహసీల్దార్ భాగ్యలత, ఎంపీడీవో గంగయ్యలు తెలిపారు. కలికిరి మార్కెట్ యార్డులో శుక్రవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ విచ్చేస్తున్నారని ఈ కార్యక్రమంపై ఇప్పటికే పంచాయతీలలో ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు సమాచారం అందించినట్లు ఎంపీడీవో తెలిపారు. గ్రామాల్లో తమ సమస్యలపై ప్రజలు అర్జీల రూపంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొనివచ్చి సమస్యలు పరిష్కరించుకోవచ్చని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో, తహసీల్దార్లు కోరారు.

## కలికిరిలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం

**కలికిరి, నవంబరు 2, ప్రభాతవార్త:**

కలికిరి క్రాస్ 4 రోడ్ల కూడలిలో ఎస్సై ఎస్.కె.రహీముల్లా చొరవతో ట్రాఫిక్ సమస్య పరిష్కారం అయ్యింది. 4 రోడ్ల కూడలిలో ఉదయం, సాయంత్రం ప్రయాణికులు, విద్యార్థులు, వాహనదారులతో రద్దీగా ఉంటుంది. మండల కేంద్రంలోని సైనిక్ స్కూలు, జేఎన్‌టీయూ, సీఆర్‌పీఎఫ్, బీఎస్ఎఫ్, ఐటీబీపీ ఇలా పలు విద్యా సంస్థలు, శిక్షణా కేంద్రాలు ఉండడంతో రద్దీగా ఉంటుంది. దీన్ని గ్రహించిన ఎస్సై ఉదయం, సాయంత్రం 4 రోడ్ల కూడలిలో ఆర్టీసీ కూడలిలో కానిస్టేబుల్‌ను నియమించి ట్రాఫిక్ సమస్యను క్రమబద్ధీకరించారు. దీంతో సమస్య పరిష్కారం అయ్యి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ప్రయాణికులు, విద్యార్థులు తమ గమ్యాలకు చేరుకుంటున్నారు. ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడంతో పలువురు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## మాల మహానాడు నగర అధ్యక్షుడిగా సత్యరాజు

**కడప వైద్యవిభాగం, నవంబరు 2, ప్రభాతవార్త:**



మాల మహానాడు కడప నరర అధ్యక్షుడిగా చెంచల డేవిడ్ సత్యరాజును నియమించినట్లు రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షుడు జాకట విజయ శేఖర్ తెలిపారు.గురువారం సంస్థ కార్యా లయంలో జరిగిన సమావేశంలో ఈ ఎన్నిక జరిగినట్లు ఆయన చెప్పారు. అలాగే నగర ఉపాధ్యక్షుడిగా ఎన్.మణి, కార్యదర్శులుగా వరప్రసాద్, సంజీవ య్యలను ఎన్నుకున్నారు. అనంతరం ఆయన ఎన్నికైన వారికి నియామక పత్రా లు అందజేసి మాట్లాడుతూ మాలల సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గ సభ్యులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ అధ్యక్షుడు సురేష్, ఆకుమల్ల సురుషోత్తం, భాస్కర్, దినేష్, దీపిక్, శిరీష పాల్గొన్నారు.

## తిరుమల నిత్యాన్నదానానికి కూరగాయల వితరణ

**– కేజే మండి యజమాని దాదాఫీర్**

**మదనపల్లె, నవంబర్ 2 ప్రభాతవార్త :**



మదనపల్లె కేజి మండి యజమాని దాదాఫీర్ ఆధ్వర్యంలో గురువారం తిరుమల-తిరుపతి దేవస్థానం నిత్యన్నదానానికి కూరగాయలు వితరణ చేశారు. గురువారం ఈ సంద ర్భంగా ఆయన పట్టణ వన్‌టౌన్ సిఐ మహబూబ్‌బాషా చేతుల మీదుగా తిరుమల నిత్యన్నదానికి నాలుగు టన్నుల కూరగాయలు అందజేశారు. ఈసందర్భంగా దాదాపీర్ మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా శ్రీవారి నిత్యన్నదానానికి కూరగాయలను ఉచితంగా అందజేయడం జరుగుతోందని శ్రీ వేంకటేశ్వర స్వామి అంటే నాకెంతో ఇష్టమని అందుకే ప్రతి సారి కూరగాయలను నా వంతు వితరణగా ఇస్తున్నానని తెలిపారు. దీంతో తోటి మండీ యజమానులు దాదాఫీర్‌ను అభినందించారు.

## 8న వడ్డెర చైతన్య సభను విజయవంతం చేయండి

**పీలేరు, నవంబరు 2 ప్రభాతవార్తః**

ఈనెల 8వ తేదీన పీలేరులో వడ్డెర్ల చైతన్య సభను విజయవంతం చేయాలని పీలేరు నియోజకవర్గంలోని వడ్డెర జాతి బిడ్డలను కే.వి.పల్లె మండల యూత్ కన్వీనర్ గజ్జల శీనురెడ్డి, పీలేరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ యల్లయ్య, హౌసింగ్ డైరెక్టర్ నాగరాజమ్మ, రామకష్ణ బీసీ నాయకుడు బాలరాజు, ఎంపీటీసీ ఈశ్వరయ్య, నాగేశ్వర, హరిప్రసాద్, గడ్డం రెడ్డెప్పరెడ్డి, గడపకు తిరిగి ఆహ్వానించటం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మన రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీపెద్దిరెడ్డిరామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి,,పీలేరు నియోజకవర్గం శాసనసభ్యులుచింతల రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాథరెడ్డి,ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి తదితరులు పాల్గొంటారని కావున వడ్డెర చైతన్య సభకు అందరూ హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.అనంతరం గురువారం మండల యూత్ కన్వీనర్ గజ్జల శీనురెడ్డి నూతన హెయిర్‌కటింగ్ షాపును ప్రారంభించారు.

## రక్తహీనతకు మేలైన చికిత్సలు

**– ఐరన్,సుక్రోజ్ మందులు పంపిణీ**
**– డాక్టర్ రమేష్‌రెడ్డి**



**పీలేరు, నవంబరు 02 ప్రభాతవార్తః**

గర్భిణీ స్త్రీల ఆరోగ్య సమస్యల్లో ఒక్కటైన రక్తహీనత, ఐరన్, సుక్రోజ్, మందులతో నిర్మూలన సాధ్యమని డాక్టర్ రమేష్‌రెడ్డి సూచనలు చేశారు.గురువారం తలపుల పీహెచ్‌సీ ప్రధాన వైద్యాధికారి రమేష్‌రెడ్డి, రక్తహీనతతో ఉన్న పరిసర ప్రాంత గర్భిణీ స్త్రీలకు సూచనలు, సలహాలతో పాటు గర్భిణీలకు రక్త వద్దికి సహకరించే ఐరన్, సుక్రోజ్ సూదిమందు సెలైన్ ద్వారా ఇస్తామన్నారు. ఈసందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ రక్తహీనత అవగాహన లోపంతో కూడిన ఒక సామాజిక సమస్య, సమస్య గర్భిణీల్లో ఉంటే పిండంపై చెడు ప్రభావం వాటిల్లి నెలలు నిండకనే తక్కువ బరువుతో శిశుజననం వంటి సమస్యలతో పాటు మాత శిశు మరణాలు కూడా జరగవచ్చునన్నారు. కావున గర్భిణీ స్త్రీలు తాజా కూరగాయలు, పండ్లు, పాలు, గ్రుడ్లు, తక్కువ మోతాదులో ఎక్కువ తినాలి అప్పుడే ప్రతి తల్లి మేలైన ఆరోగ్యవంతమైన శిశుని కుటుంబానికి అటు సమాజానికి ఇవ్వగలుగుతుందని డాక్టర్ గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య సలహాలిచ్చారు. ఈకార్యక్రమంలోపర్యవేక్షకులు కుసుమ, శిరీష, సునీత తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుపై మద్యం కేసు హాస్యాస్పదం

**– మాజీ ఎమ్మెల్యే రమేష్**

**మదనపల్లె, నవంబర్ 2 ప్రభాతవార్త :**



మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై మద్యం కుంభకోణం జరిగిందని కేసులు పెట్టడం హస్యాస్పదంగా ఉందని మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ తెలిపారు. గురువారం టిడిపి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో మద్యం కుంభకోణం జరిగిందని, మద్యం టెండర్లలో చంద్రబాబు హస్తం ఉందని మాజీ మంత్రి కొళ్ళు రవీంద్రపై కూడా కేసు నమోదు చేయడం చిగ్గుచేట్టుగా ఉందన్నారు. గత నాలుగన్నర సంవత్సరాలుగా చంద్రబాబుపై రుపాయి అవినీతి చేశాడని నిరూపించలేక అధికార దుర్వినియోగంతో అక్రమంగా అరెస్టు చేసి వ్యవస్థలను అడ్డుపెట్టుకొని జగన్ రాక్షస పాలన సాగిస్తున్నారన్నారు. ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న వైకాపా ప్రభుత్వానికి రోజులు దగ్గర పడుతున్నాయన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం కల్తీమద్యంతో ప్రజలను అనారోగ్యానికి గురి చేస్తొందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువనాయకులు యశ్వీరాజ్, మండల అధ్యక్షులు దేవరింటి శ్రీనివాసులు, వేమన్న, మేకల రెడ్డిశేఖర్, ఎర్రబల్లి వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా ఆరోగ్యమే జగనన్న లక్ష్యం

**– ఎమ్మెల్యే నవాజ్‌బాషా**

**మదనపల్లె, నవంబర్ 2 ప్రభాతవార్త :**



ఇంటింటా ప్రజలు ఆరోగ్యవం తులుగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మె ల్యే నవాజ్‌బాషా తెలిపారు. గురువా రం మున్సిపాలిటి పరిధిలోని 9వ వార్డు భర్మావీధి సచివాలయ పరిధి రామారావుస్కూల్ నందు, 30వ వార్డులో ప్రశాంతనగర్ సచివాలయ పరిధి క్రిష్ణానగర్ మున్సిపల్ స్కూల్ నందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఎమ్మెల్యే నవాజ్‌బాషా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యం అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా వైద్య, విద్యకోసం ముఖ్యమంత్రి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. నిరుపేదల సంక్షేమం కోసం నవరత్నాల పేరుతో అనేక సంక్షేమ పథకాలను మంజూరు చేస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వాన్ని ఆదరించి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మళ్ళీ గెలిపించాలని కోరారు. అనంతరం ఆరోగ్య సురక్ష కార్డులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రమీల, వైస్ ఛైర్మెన్ జింకా చలపతి, కౌన్సిలర్లు సరితా గంగాధర్‌రెడ్డి, పాల్ చంద్రశేఖర్, సుగుణ, ఎస్.వి.రమణ, ఆర్‌వి.శివారెడ్డి, శారదారెడ్డి, రేణుక, నాయకులు ఫర్జానాఫి, బాలగంగాధర్‌రెడ్డి, షరీఫ్, పసుపుపొడి రవి, డిఈ బండపల్లె శిరీష పాల్గొన్నారు. అదే విధంగా రూరల్ మండలంలోని దుబ్బిగానిపల్లె పంచాయితీ ఎనుములవారిపల్లెలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యాక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాల బుక్‌లెట్‌ను ఇంటింటా అందజేసి ప్రజలకు అవగాహన కల్పించారు.

## డా.వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్‌గా డా.లోకవర్ధన్

**కలికిరి, నవంబరు2, ప్రభాతవార్త:**



అన్నమయ్య జిల్లా డా.వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్‌గా డా.లోకవర్ధన్‌ను ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాల విభజన తరువాత ప్రభుత్వం మొట్ట మొదటగా ఈ పోస్టులను ప్రవేశపెట్టింది. ఈ పోస్టుకు గతంలో అన్నమయ్య జిల్లా జాతీయ ఆరోగ్య మిషన్ పర్యవేక్షకులుగా పనిచేస్తున్న డా.లోకవర్ధన్‌ను నియమించాలని జిల్లా కలెక్టర్ గిరీష ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగింది. దీంతో ప్రభుత్వం అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్‌గా డా.లోకవర్ధన్‌ను నియమించడంతో నవంబరు 1న లోకవర్ధన్ మంగళగిరిలోని ప్రభుత్వ కార్యాలయంలో అన్నమయ్య జిల్లా డా.వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్‌గా బాధ్యతలు స్వీకరించారు. దీంతో డా.లోకవర్ధన్‌ను అన్నమయ్య జిల్లా డీఎంహెచ్‌వో కొండయ్య, అన్నమయ్య జిల్లా డీపీఎంవో డా.రియాజ్ బేగ్, పరిపాలనాధికారి మధుసూదన్‌రెడ్డి, న్యూక్లియర్ ఎంఓ డా.విష్ణు, డీఐఓ ఉషశ్రీ, అదనపు డీఎంహెచ్‌వో డా.శైలజలు లోకవర్ధన్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డా.లోకవర్ధన్ మాట్లాడుతూ ప్రభుత్వం తనపై నమ్మకంతో తనను జిల్లా వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్‌గా నియమించిందని ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా తాను ఎంతో కష్టపడి గ్రామీణ ప్రాంతాల పేదలకు డా.వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకంలో వైద్య సేవలు అందే విధంగా చూస్తానన్నారు. అదే విధంగా నెట్‌వర్క్ ఆసుపత్రిలో కాన్పులు అయిన వారికి ప్రభుత్వం వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకంలో అందించే రూ.5వేలు ఆర్థిక సాయం అందేలా చూస్తానన్నారు. జిల్లాలోని పీహెచ్‌సీలు వైద్యాధికారులను సమన్వయం చేసుకొని డా.వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం పేద ప్రజలకు అందే విధంగా చూస్తానని లోకవర్ధన్ పేర్కొన్నారు. లోకవర్ధన్ నియామకంపై కలికిరి మండలంలోని పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## ఐఈఐ ఛైర్మన్‌గా డా.వెంకటసుబ్బయ్య ఎన్నిక పట్ల హర్షం

**కడప కార్పొరేషన్, నవంబరు 2, ప్రభాతవార్త:**

ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ (ఇండియా) టి.రాష్ట్ర ఛైర్మన్‌గా డా.జి. వెంకట సుబ్బయ్య, కార్యదర్శిగా డా.సీతారాంబాబులు ఎన్నికవడం పట్ల లోకసత్తా నాయకులు డి.వెంకట సుబ్బయ్య యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం కడప నగరంలో వెంకట సుబ్బయ్య యాదవ్ మాట్లాడుతూ ఈ పదవుల్లో వారు 2025 వరకు కొనసాగుతారని తెలిపారు. వారు మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షిం చారు. ఇంజినీర్ల సమస్యల పరిష్కారం కోసం వారు పాటుప డుతున్నారని పేర్కొన్నారు.

## వైకాపా అరాచక పాలనకు చరమగీతం తప్పదు

**– టీడీపీ మహిళా నాయకురాలు సిద్దమ్మ**



**తంబళ్లపల్లె, నవంబరు 2, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో వైకాపా అరాచక పాలనకు చరమ గీతం పాడడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని మండల టీడీపీ నాయకురాలు సిద్దమ్మ తెలిపారు. గురువారం మండలంలోని జుంజురపెంట పంచాయతీలో మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ ఆదేశాల మేరకు మాజీ సీఎం చంద్రబాబునాయుడు విడుదలైన సందర్భంగా టీడీపీ నాయకులు ఘనంగా విజయోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబునాయుడు తన రాజకీయ జీవితంలో ఏనాడు తప్పు చేయలేదని తప్పు చేయనీయడని ఆయన ప్రజలకు చేసిన సేవే శ్రీరామరక్షగా నిలుస్తుందన్నారు. రాబోయే రోజుల్లో తెదేపా విజయఢంకా మోగించడం ఖాయమని తిరిగి సీఎంగా చంద్రబాబు ప్రజా రంజక పాలన మీరే చూస్తారన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జి బేరి శ్రీనివాసులు, కృష్ణమూర్తి నాయుడు, తేజ మూర్తి నాయుడు, ఉత్తమ్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ రామచంద్ర, చలపతి నాయుడు, తెలుగు యువత నరసింహులు, అల్లావుద్దీన్, కొట్టాల సుధాకర్, వినోద్‌కుమార్, వెంకటస్వామి, రెడ్డప్ప, రఘుపతి నాయుడు, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఐటీఐ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించండి

**– ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ నాగరాజు**



**తంబళ్లపల్లె, నవంబరు 2, ప్రభాతవార్త**

తంబళ్లపల్లెలోని శ్రీటీఎన్ వెంకట సుబ్బారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ఐటీఐలో శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ నాగరాజు ఆకాంక్షించారు. గురువారం ఐటీఐలో జరిగిన విద్యార్థుల స్నాతకోత్సవాలలో భాగంగా 2021-2023 ఏడాదిలో శిక్షణ పొంది పాసైన 74 మంది విద్యార్థులకు ఆయన సర్టిఫికెట్లు పంపిణీతో పాటు సత్వర జీవనోపాధికి రూ.18వేలు జీతంతో కూడిన ఉద్యోగ పత్రాలు సైతం అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అన్ని రంగాల్లో పూర్తిగా వెనకబడిన తంబళ్లపల్లె ప్రాంతంలో నాలుగు దశాబ్దాల క్రితం టీఎన్ కుటుంబీకులు ముందు చూపుతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఐటీఐ ఏర్పాటు చేసి వేలాది మందికి జీవనోనాధి కల్పించి చరిత్రలో మిగిలిపోయారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఐటీఐ అధ్యాపక బృందంతో పాటు ఐటీఐలో శిక్షణ పొందిన విద్యార్థులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్ మీట్‌లో తంబళ్ల క్రీడాకారుల ప్రతిభ



**తంబళ్లపల్లె, నవంబరు 2, ప్రభాతవార్త**

ములకల చెరువు మండలం దేవలచెరువు జడ్పీ హైస్కూల్లో జరిగిన నియోజకవర్గ స్థాయి అథ్లెటిక్స్ మీట్‌లో తంబళ్లపల్లె మండల విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. తంబళ్లపల్లె గిరిజన గురుకులానికి చెందిన అండర్-17 రెడ్డప్ప నాయక్ (హైజంప్) ప్రథమ ప్రేంనాథ్ నాయక్ ద్వితీయ, జగపతి తృతీయ స్థానాల్లో నిలిచారు. 200 మీటర్ల రన్నింగ్ రేస్‌లో సంతోష్ నాయక్ ప్రథమ స్థానం, అండర్-14 నిరంజన్ నాయక్ హైజంప్, లాంగ్‌జంప్, షార్ట్ పుట్, 200 మీటర్ల రన్నింగ్ రేసులో మొదటి స్థానం, అండర్-14లో నాగేంద్రబాబు నాయక్ 400 మీటర్ల రన్నింగ్‌లో మొదటి స్థానంలో నిలవడం హర్షనీయం. కన్నెమడుగు హైస్కూలుకు చెందిన స్ఫూర్తి ట్రిపుల్ జంప్‌లో మొదటి స్థానం, స్వాతి 600, 400 మీటర్ల పరుగులో ప్రథమి, సుమిత్ర లాంగ్‌జంప్‌లో ప్రథమ, మనోజ్‌కుమార్‌రెడ్డి 1500 మీటర్ల, జావెలిన్‌త్రోలో ప్రథమ, శివకుమార్ 800 మీటర్ల పరుగులో ప్రథమ స్థానంలో నిలిచారు. నియోజకవర్గ స్థాయిలో ఎంపికైన క్రీడాకారఉలు 4వ తేదీన తిరుపతిలో జరిగే జిల్లా స్థాయి క్రీడా పోటీలలో పాల్గొంటారు. దేవలచెరువు అథ్లెటిక్స్ మీట్‌లో ప్రతిభ కనబరిచిన గిరిజన గురుకులంతో పాటు కన్నెమడుగు హైస్కూలు ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు పీడీలను ఎంఈవోలు త్యాగరాజు, నాగ సుబ్బరాయుడు, ఎంపీడీవో సురేంద్రనాథ్, తహసీల్దారు శ్రీనివాసులు, ప్రజా ప్రతినిధులు, ప్రశంసలతో ముంచెత్తారు.

## ఎస్‌జేడబ్ల్యుహెచ్‌ఆర్‌సీ జిల్లా ఛైర్మన్‌గా విష్ణువర్ధన్‌రెడ్డి నియామకం



**కడప కార్పొరేషన్, నవంబరు 2, ప్రభాతవార్త:**

సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కడప జిల్లా ఛైర్మన్‌గా బసుపల్లి విష్ణువ ర్ధన్‌రెడ్డి గురువారం ఆ సంస్థ జాతీయ ఛైర్మన్ డా.కొప్పుల విజ యకుమార్ అధికారి కంగా నియమి ంచి నియామక పత్రా న్ని అందిం చారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ మానవ హక్కుల ఉల్లంఘ నలు జరుగు తున్నా యన్నారు. భారత రాజ్యాంగం కల్పిం చిన హక్కులు, వాటి ఉపయోగాలు తెలుసుకోవాలన్నారు. కుల, మత, వర్గ, వర్ణ, రాజకీయ, లింగ వివక్ష లేకుండా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకా రం అందరూ సమానులే అన్నారు. రాత పూర్వకంగా తమకు ఎవరైనా ఫిర్యా దులు ఇస్తే వాటిని జాతీయ మానవ హక్కుల కమిషన్ ఢిల్లీలో కేసు ఫైల్ చేయ డం జరుగుతుందన్నారు. బాధితులకు త్వరితగతిన న్యాయం రిగేందుకు మానవ హక్కుల కమిషన్ దోహదపడుతుందని విజయ్‌కుమార్ తెలిపారు. విష్ణువర్ధన్‌రెడ్డి మాటాడుతూ తన మీద నమ్మకం ఉంచి ఇంతటి గొప్ప బాధ్యతలు అప్పగించిన జాతీయ ఛైర్మన్ డా.కొప్పుల విజయ్‌కుమార్, సౌత్ ఇండియా వర్కింగ్ కమిటీ ఛైర్మన్ డా.గంప హన్మగౌడ్, ఏపీ స్టేట్ ఛైర్మన్ బాలాజీలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియా వర్కింగ్ కమిటీ ఛైర్మన్‌డా గంపా హన్మగౌడ్, రావుల కిషన్ గౌడ్, ఆదినారాయణరెడ్డి పాల్గొన్నారు.

## ఎలాంటి కేసులు లేకున్నా తెదేపా నాయకులను వేధిస్తున్నారు

**– టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి**

**కడప వైద్యవిభాగం, నవంబరు 2, ప్రభాతవార్త:**

తెదేపా నాయకులను స్థానిక పోలీసులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఎలాంటి కేసులు లేకున్నా స్టేషన్‌కు పిలిపించి వేధించడం సరికాదని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇటువంటి చర్యలు చేపడితే పోలీసులపై న్యాయ పోరాటం చేస్తామన్నారు. తెదేపా కార్యకర్తలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ధైర్యం చెప్పారు. ఈ విషయంపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## దొంగే దొంగ అన్నట్లుగా.. మద్యం పాలసీపై చంద్రబాబు, కొల్లు రవీంద్రపై అక్రమ కేసులా..!

**– టీడీపీ బెస్తా సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ యాటగిరి రాంప్రసాద్**



**కడప వైద్యవిభాగం,నవంబరు2, ప్రభాతవార్త**

అధికారంలోకి వస్తే మద్యపా న నిషేదం చేస్తామని ప్రగల్భాలు పలికి అధికారంలోకి రాగానే నిషేదం గాలికొదిలి జగన్ అనుచరులే కల్తీ మద్యం తయారీ, అమ్మకాలు సాగిస్తున్నారని టీడీపీ బెస్త సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ యాటగిరి రాంప్రసాద్ ఆరోపించారు. దొంగే దొంగ అన్నట్లు మద్యం పాలసీపై చంద్రబా బునాయుడు, కొల్లు రవీంద్రలపై అక్రమ కేసులా ఆయన ప్రశ్నించారు. గురువా రం బెస్త సాధికార కమిటీ ఆధ్వర్యంలో కడపలోని పాత బస్టాండు సెంటర్‌లో ఉన్న మహాత్మ జ్యోతిరావు పేలు విగ్రహానికి పూలమాలలు వేసి అక్రమ కేసులపై నిరసన తెలిపారు. స్కిల్ కేసుతో పాటు చంద్రబాబుపై మోపిన అన్ని కేసులు మాఫీ కానున్నాయని కొత్తగా మద్యం కేసు బనాయించిన సంగతి ప్రజలందరికీ తెలు సన్నారు. చంద్రబాబు, కొల్లు రవీంద్రలు కడిగిన ముత్యంలా బయటకు వస్తార న్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు జనార్ధన్‌రావు, భరత్‌కుమార్, సుబ్బరా యుడు, ఆవుల వెంకటేష్, గడ్డం శీను, రాయుడు, వర్దిబోయిన రాము తది తరులున్నారు.

## ట్రాఫిక్ సీఐగా సురేష్‌రెడ్డి

**పులివెందుల రూరల్, నవంబర్ 2, ప్రభాతవార్త**



పులివెందుల ట్రాఫిక్ సీఐగా సురేష్‌రెడ్డి గురువారం బాధ్యతలు స్వీక రించారు. ఆయన గతంలో పోరు మామిళ్ల, కలకడ సర్కిల్ ఇన్‌స్పెక్టరుగా విధులు నిర్వహించారు. ఇటీవల బదిలీల్లో భాగంగా పులివెందుల సీఐగా నియమించబడ్డా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు తప్పని సరిగా పాటించి ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు, ప్రమాదాల నివారణకు సహకరించాలని పిలుపు నిచ్చారు.

## ఎస్ఆర్ఐటీ అధ్యాపకునికి డాక్టరేట్

**ప్రొద్దుటూరు క్రైం, నవంబరు 2, ప్రభాతవార్త**



సాయిరాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాల లో సివిల్ విభాగంలో అధ్యాపకునిగా పని చేస్తున్న బి.రఘునాథ్‌కు సెహో ర్ (మధ్యప్రదేశ్) చెందిన శ్రీసత్యసాయి యూనివర్శిటీ ఆఫ్ టెక్నాలజీ ఆన్‌పుష్ వోవర్ అనాలసిస్ ఆఫ్ పార్ట్‌స్పాన్ ఆర్ఓ బ్రిడ్జెస్ అనే అంశం మీద పరిశోధన పత్రాలను సమర్పించినం దుకు గాను డాక్టరేట్‌ను అందజేయడం జరిగిందని ప్రిన్సిపల్ డా.పాండు రంగన్ రవి తెలిపారు. ఈ సందర్భంగా ఛైర్మన్ బసిరెడ్డి, రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీర కల్యాణ్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డా.ఎ.వెం కటేశ్వరరెడ్డి, అకడమిక్ డీన్ డా.వై.రామసుబ్బారెడ్డి, హెచ్‌ఓడీలు, అధ్యాపకులు రఘునాథరెడ్డిని అభినందించారు.

## రాజంపేట రూరల్ సిఐగా మంజునాథ్‌రెడ్డి బాధ్యతలు

**రాజంపేట అర్బన్, నవంబరు 2 ప్రభాతవార్త**



రాజంపేట రూరల్ సిఐగా ఎం.మంజునాథ్‌రెడ్డి గు రువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న పుల్లయ్య సెలవుపై వెళ్లారు. ఆ స్థానంలో అన్నమయ్య జిల్లా పీలేరులో ఎస్ఐగా పనిచేస్తున్న మంజునాథ్‌రెడ్డి పదోన్నతిపై ఇక్కడికి బదిలీ అయ్యారు. ఈ మేరకు సిఐ ని మన్నూరు ఎస్ఐ బత్సవత్సలం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన సిఐ మంజునాథ్‌రెడ్డి మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో నేరాలను అరికట్టేందుకు కృషి చేస్తామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అభివృద్ధి, గృహ నిర్మాణాలపై సమీక్ష

**దువ్వూరు, నవంబరు 2, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, గృహ నిర్మాణాలపై గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో మండల ప్రత్యేక అధికారి ఓబులేసు నందన్ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా ఏయే పథకాలలో ఇళ్లు వచ్చాయో వాటిని పూర్తి చేయాలన్నారు. ప్రతి గ్రామ సచివాలయ పరిధిలో గడప గడపకు రూ.20లక్షలు నిధులు కేటాయించారని వాటిని త్వరితగతిన కేటాయించిన పనులు పూర్తి చేయాలన్నారు. అలాగే గ్రామ సచివాలయాలు 2, 3 చోట్ల పూర్తి కావాల్సి ఉందని వాటిని పూర్తి చేసి గ్రామ సచివాలయ సిబ్బందికి అప్పగించారు. గృహ నిర్మాణాలపై పంచాయతీల వారీగా సమీక్ష నిర్వహించారు. గృహాలు త్వరగా నిర్మించుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని సచివాలయంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, గృహ నిర్మాణాల సిబ్బంది కృషి చేయాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో కొంత మంది ఆరోగ్యాలు సరిగా లేకపోవడం, కంటి శుక్లాలు ఏర్పడ్డాయని వారికి వివిధ కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్సలు చేయించాలన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ రమాకుమాని, ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, ఏఈలు సుబ్రమణ్యం, శాంతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఉపాది కల్పనను సద్వినియోగం చేసుకోండి

### ఎమ్మెల్యే కొరముట్ల

**రైల్వేకోడూరు రూరల్, నవంబరు 2 ప్రభాతవార్త**



దేశ ప్రధానమంత్రి నూతనంగా ప్రవేశపెట్టిన పిఎంఇజిపిపై ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఉపాది కల్పన సమన్వయ పశుసంవర్ధకశాఖ పథకాన్ని కోడూరు నియోజకవర్గ ప్రజలు జీవనోపాది కోసం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గురువారం సాయంత్రం పశుసంవర్ధకశాఖ సంచాలకులు గుణశేఖర్‌పిళ్లై ఆధ్వర్యంలో పిఎంఇజిపి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న నిరుపేదలు తద్వారా జీవనోపాది కోసం ఈ పథకాన్ని ఏర్పాటు చేశారని, ఈ పథకం నిరుపేదలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అన్నమయ్య జిల్లాలో ఈ కార్యక్రమం సద్వినియోగం చేసుకుని ఎంతో మంది వారి వారి కుటుంబ పోషణ కొరకు ఈ పథకాన్ని అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పంజం సుకుమార్‌రెడ్డి, ధ్వజారెడ్డి, తహశిల్దారు రామో మ్మహన్, రాజంపేట పశుసంవర్ధకశాఖ ఉపసంచలాకులు విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ సాగులో మెలుకవలు పాటించాలి

### ఏడిఏ దీక్షాకుమారి



**మదనపల్లె, నవంబర్ 2 ప్రభాతవార్త :**

వ్యవసాయ సాగులో రైతులు మెలుకవలు పాటించేలా రైతు బరోసా సిబ్బంది చర్యలు చేపట్టాలని వ్యవసాయ సహాయక సంచాలకులు దీక్షాకుమారి తెలిపారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతుబరోసా సిబ్బందికి సాంకేతిక సామర్థ్య శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రబీలో పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ముఖ్యంగా చిరుధాన్యాల సాగుపై తీసుకోవాల్సి న జాగ్రత్తల గురించి వివరించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు మాధవిలత, పెరుమాళ్ళపల్లె సోమశేఖర్ మాట్లాడుతూ రబీ వేరుశెనగలో పాటించాల్సిన మొక్కల సాంద్రత, సస్యరక్షణ, నూతన కలుపు నివారణ గురించి తెలియజేశారు. వ్యవసాయ సాగులో నైపుణ్య పద్ధతులను సాధిస్తేనే అధిక దిగుబడులు వస్తుందన్నారు. ఈక్రాప్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మండల వ్యవసాయశాఖ అధికారులు నాగప్రసాద్, మురళీమోహన్, మోహన్‌కుమార్, ఝాన్సీ లక్ష్మీ, నియోజకవర్గ రైతుబరోసా సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన ప్రెస్‌క్లబ్ కమిటీ ఎంపిక ఏకగ్రీవం

**పీలేరు, అక్టోబరు 02 ప్రభాతవార్తః**



స్థానిక సీఎల్ఆర్‌సీ కార్యాలయ సమవేశ భవనంలో గురువారం పీలేరు ప్రెస్‌క్లబ్ ఎన్నికలు జరిగాయి. ఈసందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. అధ్యక్షులుగా మల్లెల జాకీర్‌హుస్సేన్, ఉపాధ్యక్షులుగా ఆసాది రామాంజులు, నంద్యాల నాగరాజు, జానం గంగిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జలకనూరి చంద్రశేఖర్‌రాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రవికిశోర్, కోశాధికారిగా గండికోట వెంకటేష్, జాయింట్ సెక్రటరీలుగా రామచంద్ర, తులసికష్ణ, ప్రత్యేక ఆహ్వానితులుగా పటాన్ జాకీర్, గౌరవాధ్యక్షులుగా ఎస్.ఖాదర్‌బాషా, గౌరవ సలహాదారుగా జమీల గౌస్, న్యాయ సలహాదారుగా హరీష్‌అలీ, పదిమంది ఎగ్జిగూటివ్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రెస్‌క్లబ్ కమిటీ సభ్యులను సమన్వయపరుస్తూ సమిష్టిగా పనిచేస్తూ సమస్యల పరిష్కారానికి కషిచేస్తామన్నారు. ముఖ్యంగా అర్హులైన సభ్యులకు ప్రభుత్వ ఇళ్లు, ఇంటి పట్టాలు ఇప్పించుట, వారి పిల్లల చదువులకు ప్రయివేటు పాఠశాలలో రాయితీ కల్పించుట ఇతర సమస్యలపై పోరాడుతామని అన్నారు.అలాగే అందరం ఐకమత్యంగా ఉండి ప్రతి సమస్యను కూలంకుషంగా చర్చించి పరిష్కారం చేసుకుందామన్నారు. ఈ ఎన్నికలకు సీనియర్ జర్నలిస్టులు పటాన్‌జాకీర్, అల్తాఫ్ హుస్సేన్ పర్యవేక్షణలో నిర్వహించారు.

## టైలరింగ్ శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ

**బద్వేలు అర్బన్, నవంబర్ 2 ప్రభాతవార్త :**



మున్సిపాలిటీ పరిధిలోని సంఘమిత్ర స్వచ్ఛంధ సేవ సంస్థ ఆధ్వర్యంలో గురువారం సంఘమిత్ర కార్యాలయంలో టైలరింగ్ శిక్షణ పొందిన మహిళలకు ఉచితంగా శిక్షణ ఇవ్వడంతోపాటు వారికి సర్టిఫికెట్లను సంఘమిత్ర అధ్యక్షులు సొద్దల పెంచలయ్య ఆధ్వర్యంలో జిల్లా ఎస్సీ కార్పోరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ వెంకటసుబ్బయ్య, స్టేట్ సగర కార్పోరేషన్ గానుగపెంట రమణమ్మ చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చేతివృత్తుల ద్వారా ఆర్థికాభివద్ధికోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదల అభివద్ధికి కృషిచేస్తుందన్నారు. అనంతరం సంఘమిత్ర అధ్యక్షులు సొద్దల పెంచలయ్య మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందేందుకు సంఘమిత్ర ద్వారా ఉచితంగా కుట్టుశిక్షణ ఇవ్వడంతో పాటు వారికి సర్టిఫికెట్లు అందజేయడం జరిగిందన్నారు. ఎంతోమంది మహిళలు ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్నటువంటి వారికి సంఘమిత్ర సంస్థ ద్వారా వారి ఉపాధికోసం ఉచిత కుట్టుశిక్షనను ఇవ్వడం జరిగిందన్నారు. ఈ శిక్షణ ద్వారా వారి ఆర్థికాభివృద్ధి మరియు కుటుంబ పోషణకు ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో గురుమూర్తి, సత్తార్, యోహాన్, అంబేద్కర్ భవన్ అధ్యక్షులు మురళి, ఉపాధ్యక్షులు సామేల్, టైలరింగ్ శిక్షణ కో ఆర్డినేటర్ జహీరా, సుధామని, ఎన్‌జీవోలు రవి, ఓఎస్‌వి. ప్రసాద్, పిచ్చయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## యాగాలు చేసినా, పొర్లుదండాలు పెట్టినా టీడీపీ గెలవడం అసాధ్యం



**పులివెందుల, నవంబర్ 2, ప్రభాతవార్త ః**

తెలుగుదేశం పార్టీ వారు ఎన్నియాగాలు చేసినా, ఎన్ని పొర్లు దండాలు పెట్టినా ఎన్నికల్లో టీడీపీ గెలవడం అసాధ్యమని వైఎస్ఆర్‌సీపీ నాయకులు, పురపాలిక ఛైర్మన్ డాక్టర్ వల్లెపు వరప్రసాద్, జేసీఎస్ ఇన్‌ఛార్జ్ కౌన్సిలరు కిషోర్, వాల్మీకి సంఘం డైరెక్టరు నారాయణస్వామి, నూర్‌బాషా సంఘం నాయకుడు రసూల్ అన్నారు. పులివెందులలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం వారు విలేకర్లతో మాట్లాడారు. తెదేపా కార్యాలయ ప్రారంభోత్సవంలో తెదేపా నాయకులు త్వరలో పులివెందులలో కూడా తెదేపా ఎండా ఎగురవేస్తామని చెప్పినట్లు మాకు సమాచారం అందిందని, దీనికి సంబంధించి అన్నివర్గాల అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషిచేస్తున్నారన్నారు. చంద్రబాబు హయాంలో ఎవరికీ చేసింది ఏమీ లేదని, బడుగు, బలహీన వర్గాలకు, అగ్రవర్ణాలకు సంబంధించి ఆయన చేసిందేమీ లేదన్నారు. జగనన్న ప్రభుత్వం వచ్చిన వెంటనే అన్నివర్గాలకు సంబంధించి మేలు చేకూర్చారని, అలాగే పదవులు కూడా ఇచ్చారన్నారు. పులివెందులలో తెదేపా వారికి డిపాజిట్లు కూడా రావన్నారు. వార్డు మెంబరుగా కానీ, ఒక సర్పంచిగా కానీ గెలిచిన తరువాత మళ్లీ మీరు మాట్లాడాలని హితవు పలికారు. పులివెందులకు సంబంధించి వందల కోట్ల రూపాయలు కేటాయించి అభివృద్ధి జరుగుతోందన్నారు. ఇది మీకు కనిపించడం లేదా అని వారు ప్రశ్నించారు. అన్నాక్యాంటిన్, నీరు-చెట్టు, ద్వారా ఎంత దోపిడీ చేశారో ప్రజలదరికీ తెలుసునన్నారు. వైఎస్ గన్‌మోహన్‌రెడ్డిని, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిని ఓడించడం అంటే యాగాలు చేసేంత సులువు కాదన్నారు. వారిని ఇక్కడి ప్రజలు గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్నారని, మీ నాయకుడు చంద్రబాబు పులివెందుల నడిబొట్టులో మీటింగ్ పెట్టి పులివెందులకు అనవసరంగా నిధులు కురిపిస్తున్నారని, ఈ నిధులను పక్కన ఇచ్చి ఉంటే ఎవరితో అభివృద్ధి చెంది ఉంటుందని చెప్పినప్పుడు మీరు అటు పక్క ఒకరు, ఇటు పక్కన ఒకరు ఉన్నారే దానిని ఖండించలేకపోడంలోనే మీకు పులివెందులకు సంబంధించి, ఈ ప్రాంత అభివృద్ధికి సంబంధించి ఏ మాత్రం శుద్ధత ఉంటే ప్రజలందరికీ అర్థమైందన్నారు.ఏదైనా ఒక విషయం మాట్లాడేటప్పుడు అన్ని తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు.కార్యక్రమంలో వైకాపానాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**వేంపల్లె, నవంబర్ 2, ప్రభాతవార్త ః**



రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు వేంపల్లె శ్రీచైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి తెలిపారు. జిల్లాస్థాయి స్కూల్ ఆఫ్ గేమ్స్ ఫెడరేషన్ ప్రొద్దుటూరు జార్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు అండర్14 విభాగంలో చరణ్‌తేజ్‌రెడ్డి, నవీన్‌కుమార్‌రెడ్డి, మేఘశ్రీసాయి, అండర్17 విభాగంలో మోహిత్‌రెడ్డి, సేతుప్రియ, హాసిక, దర్శినిలు ఉత్తమ ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరి పట్ల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డితో పాటు డైరెక్టర్లు చేతన్‌రెడ్డి, చైతన్యరెడ్డి హర్షం వ్యక్తం చేసి విద్యార్థులను అభినందించారు.

## 7 నుండి శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరీదేవి జ్యోతి ఉత్సవాలు

**చిన్నమండెం, నవంబర్ 2(ప్రభాతవార్త):**



మండల పరిధిలోని దిగువగొట్టివీడు గ్రామం రామాపురంలో వెలిసియున్న శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరీదేవి అమ్మవారి జ్యోతి ఉత్సవాలు ఈ నెల 7వ తేదీ నుండి ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 7వ తేదీ ఉదయం పూజా కార్యక్రమము, తీర్థప్రసాద వినియోగము, సాయంత్రం రామాపురం ప్రజలచే దీలు మోయుట(జ్యోతులు) ఆలయానికి చేరి పూజలు గావించెదరన్నారు. అదే విధంగా 8వ తేదీన ఉదయం పంచామృతాభిషేకము, అమ్మవారికి విశేషాలంకరణ పూజా కార్యక్రములు, భక్తాదులకు తీర్థప్రసాద వినియోగము, సాయంత్రం ఊరేగింపుగా కలిశములు మోయుట జ్యోతి పిండి, జ్యోతులు తయారు చేయుట, అగ్నిగుండ పూజా కార్యక్రమము అగ్నిగుండ ప్రవేశం కలదన్నారు. అదే విధంగా రాత్రి 9 గంటలకు శ్రీ అమ్మవారిని సింహవాహనంపై పుష్ప పల్లకీలో నిలిపి రంగు రంగుల విద్యుత్‌దీపాలతో బాణసంచా వేడుకలతో చెక్కభజన కోలాటాలతో బ్యాండు వాయిద్యాలతో మేళతాళాలతో అమ్మవారిని ఊరేగింపు చేయబడునన్నారు. ఈ నెల 9వ తేదీన ఉదయం అమ్మవారి అలంకరణ పూజాకార్యక్రమము, భక్తాదులకు తీర్థప్రసాద వినియోగము, సాయంత్రం ఉట్ల తిరుణాల జరుపబడునన్నారు. ఈ నెల 10వ తేదీన ఉదయం తొగట వీర క్షత్రియులు అందరూ ఆలయం నందు సమావేశం జరిపి జ్యోతి పిండి వినియోగము చేయబడును. జమ ఖర్చులు చూడబును. అమ్మవారి చీరలు వేలము వేయబడునన్నారు. తొగటవీరక్ష త్రియులు, భక్తాదులెల్లరూ పై కార్యక్రమములు జయప్రదం చేయాల్సిందిగా కోరారు.

## ప్రజల్లో భక్తిభావం పెంపొందాలి

### శ్రీ వెంకటేశ్వర ఆలయ పున: నిర్మాణ శిలాఫలక ఆవిష్కరణలో ఎమ్మెల్యే

**గాలివీడు, నవంబర్ 2(ప్రభాతవార్త):**



ప్రజల్లో భక్తిభావాలు పెంపొందాలని రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. రూ.50 లక్షల నిధులతో గాలివీడు మండలం పందికుంట గ్రామం వెంకటేశ్వరపురంలో శ్రీ వెంకటేశ్వర ఆలయ పునః నిర్మాణ శిలాఫలక ఆవిష్కరణలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆలయ నిర్మాణ పనులను నాణ్యతగా, త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జగన్ పాలనలో ఆలయాలకు మహర్దశ కలిగిందన్నారు.

## ముస్లింలకు లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలు కేటాయించండి

### - తులసిరెడ్డిని కలిసిన ఫోమా సభ్యులు

**వేంపల్లె, నవంబర్ 2, ప్రభాతవార్త ః**



వచ్చే ఎన్నికల్లో ముస్లింలకు లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలు కేటాయించాలని ఫెడరేషన్ ఆఫ్ ముస్లిమ్స్ అసోసియేషన్ (ఫోమా) కమిటి సభ్యులు కోరారు. గురువారం వేంపల్లెలోని ఏపీసీసీ మీడియా ఛైర్మన్, రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ ఎన్.తులసిరెడ్డిని వారు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఒక్కటే లౌకికవాదాన్ని పరిరక్షించగలదని, ఏపీలో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో 4లోక్‌సభ స్థానాలు, 15అసెంబ్లీ స్థానాలు ముస్లిం అభ్యర్థులకు కేటాయించాలని తులసిరెడ్డిని కోరారు. అందుకు స్పందించిన ఆయన తప్పకుండా కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకునిపోతానని ఆయన హామీఇచ్చారు. తులసిరెడ్డిని కలిసిన వారిలో ఫోమా కమిటి అధ్యక్షుడు హమీద్, అన్వర్‌బాషా, మహమ్మద్‌పాషా, అమీర్, సయ్యద్ ఖాజా, లతీఫ్, జమీర్, తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే చంద్రబాబు ధ్యేయం

### టిడిపి జిల్లా అధ్యక్షులు జగన్‌రాజు



**రాజంపేట అర్బన్, నవంబరు 2 ప్రభాతవార్త**

కేంద్ర సంక్షేమమే తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబు ముఖ్య ఉద్దేశ్యమని పార్టీ జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు పేర్కొన్నారు. గురువారం వీరబల్లె మండలం ఒడివీడు కస్పాలో జరిగిన భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు భానుగోపాల్‌రాజు పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ హయాంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. కరెంటు ఛార్జిలు ప్రజలు మోయలేనంతగా భారం మోపారన్నారు. సంక్షేమ పథకాల్లో కోత విధించారని ధ్వజమెత్తారు. బటన్ నొక్కుడు పథకాలతో అసలు లబ్దిదారులకు అన్యాయం జరిగిందన్నారు. రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలంటే అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాలన్నా, అభివృద్ధి జరగాలన్నా చంద్రబాబునాయుడు సిఎం కావడం ఎంతో అవసరమన్నారు. ప్రజలు తెలుగుదేశంపార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మట్లి సర్పంచ్ నాగార్జున ఆచారి, మాజీ సర్పంచ్ వెంకటరామరాజు, పార్టీ నాయకులు రామచంద్ర, భూషణ్‌నాయుడు, సుధాకర్, చలపతి, సిద్ధిరాజు, ప్రభాకర్‌నాయుడు, మహిళా అధ్యక్షురాలు నాగసుబ్బమ్మ, తెలుగు యువత పార్లమెంట్ కార్యదర్శి నేతి రమేష్,ఐటిడిసి నేతలు పవన్‌వినయ్ పాల్గొన్నారు.

## ముగ్గురు పేకాట రాయుళ్లు అరెస్ట్

**లక్కిరెడ్డిపల్లె, నవంబరు 2, ప్రభాతవార్త:**



మండలంలోని కస్తూరి రాజుగారిపల్లె పరిసర ప్రాంతాల్లో పేకాట ఆడుతున్న ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఎస్సై మల్లికార్జునరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గురువారం వివరాలు వెల్లడించారు. తమకు రాబడిన సమాచారం మేరకు దాడులు నిర్వహించి ముగ్గురు పేకాట రాయుళ్లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.25200 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## టీడీపీ నుంచి 105 కుటుంబాలు వైసీపీలో చేరిక

### పలువురిని పార్టీ కండువాలతో పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

**బద్వేలు అర్బన్, నవంబర్ 2 ప్రభాతవార్త :**



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పనితీరుకు ఆకర్షితులైన 105 కుటుంబాలు టీడీపీ నుంచి వైసీపీలోకి చేరాయి. మున్సిపాలిటీ పరిధి 20 వ వార్డు ఐలమ్మ కాలనీలో గాజులపల్లె కేశవరెడ్డి ఆధ్వర్యంలో గురువారం టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి 105 కుటుంబాలు ఎమ్మెల్సీ గోవిందరెడ్డి , ఎమ్మెల్యే డాక్టర్ సుధ, మున్సిపల్ చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్‌రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు సుందరరామిరెడ్డి, వైస్ చైర్మన్‌లు గోపా స్వామి, సాయి క్రిష్ణల ఆధ్వర్యంలో పార్టీ శాలువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డిసి.గోవిందరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనను చూసి టీడీపీ నుంచి అనేక కుటుంబాలు వైసీపీలోకి రావడం జరుగుతోందన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అభివద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సాగిస్తున్నారని, గడిచిన నాలుగు సంవత్సరాలలో ఇచ్చిన హామీల కన్నా ఎక్కువ శాతం అభివృద్ధి చేసి చూపారన్నారు. మాజీ సీఎం చంద్రబాబు ఎస్సీ లకు విద్య, వైద్యం దూరం చేస్తే సీఎం వారికి కార్పొరేట్ విద్యనందించి వారి భవితకు ఉన్నత బాట వేశారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధిని చూసి పలువురు టీడీపీ నాయకులు పార్టీకి రావడం సంతోషకరమన్నారు. పార్టీలోకి చేరిన ప్రతి ఒక్కరూ కూడా పార్టీకోసం పాటుపడి రాబోయే ఎన్నికలలో భారీ మెజార్టీతో పార్టీ గెలుపులో భాగస్వాములు కావాలన్నారు. జడ్పీటీసీ పోలిరెడ్డి, వెంకటేశ్వర్లు, బద్వేలు మండల అధ్యక్షులు పోకల మల్లేశ్వర్‌రెడ్డి, చరణ్, డాక్టర్ శ్రీను, చంద్రతో పాటు పలువురు పాల్గొన్నారు.

## బడుగు బలహీనవర్గాల అభ్యున్నతిని అణిచివేయడమే వైసిపి ప్రభుత్వ లక్ష్యం

### తెలుగుదేశంపార్టీ బిసిసెల్ రాష్ట్ర కార్యదర్శి సమ్మెట శివప్రసాద్

**నందలూరు, నవంబరు 2 ప్రభాతవార్త**



గత నాలుగున్నర సంవత్సరాల వైసిపి ప్రభుత్వంలో అనేకరకాల నకిలీ, పిచ్చి బ్రాండ్లతో మద్యం పంపిణీ చేసి ప్రజల జీవితాలతో ఆడుకోవడమే కాకుండా వేలాది మంది ప్రజల ప్రాణాలను పొట్టన పెట్టుకోవడమేకాకుండా లక్షలాదిమంది ప్రజలను అనారోగ్యంపాలు చేసి ప్రజల జీవితాలతో ఆటలాడుకోవడం మీసైకో, నియంతపాలనకు నిదర్శనమని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర బిసిసెల్ సెక్రటరి సమ్మెట శివప్రసాద్ తీవ్రంగా ఆరోపించారు. అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు సూచనల మేరకు గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేల కోట్ల రూపాయలు దండుకొని కనీసం మద్యం షాపుల్లో డిజిటల్ కరెన్సీ లేకుండా కేవలం నగదు లావాదేవీలు జరిపి లక్షల కోట్ల కుంభకోణాలు చేసిన మీరా ఈ రోజు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడుని, బడుగు బలహీనవర్గాలకు చెందిన మాజీ మంత్రివర్యులు కొల్లు రవీంద్రల మీద తప్పుడు కేసులు పెట్టడం హస్యాస్పదమని వారు ఎద్దేవా చేశారు. గత ఎన్నికల ప్రచారంలో వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్తిస్థాయి మధ్యనిషేదం చేస్తామని హామీ ఇచ్చి హామీని గాలికొదిలేసిన సైకో రెడ్డి తప్పు చేయని వారిమీద అక్రమ కేసులు బనాయించి నువ్వు పిచ్చి ఆనందాన్ని పొందుతున్నావన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ బిసి నేతలు చామంచి పెంచలయ్య, కానుకుర్తి వెంకటయ్య, తెలుగు యువత నాయకులు తోట శివశంకర్, బిసి నాయకులు కల్లూరు సుబ్బారాయుడు, జాగటి వెంకటరమణ, జనసేన నాయకుడు మారం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నమయ్య డిపిపి అధ్యక్షుడికి సన్మానం



**రాయచోటి, నవంబర్ 02, ప్రభాత వార్త:**

అగ్రనేత రాహుల్ గాంధీ భరత జోడో యాత్ర తో కాంగ్రెస్ పార్టీ కి నూరు కోట్ల ఏనుగుల బలం వ చ్చిందని డిసిసి అధ్యక్షుడు అల్లాబకష్ అన్నాడు. గురువారంవ పట్టణంలోని డిసిసి కార్యాలయంలో గాలివీడు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షాజహాన్ ఆద్వర్యంలో కొత్తగా పదవీ బాధ్య తలు చేపట్టిన డిసిసి అధ్యక్షుడికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్మానాలు, సత్కారాలు ముఖ్యం కాదని, ప్రస్తుత పరిస్తితుల్లో పార్టీ కోసం కష్టపడి పని చేసి కేంద్రంలోని బిజేపీని గద్దె దింపాలని తెలిపారు. కార్యక్రమంలో జిలాన్, మహబుబ్ బాషా, వెంకట రమణ, బికారి పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లాలో 18 కరువు మండలాలు

### జిల్లా కలెక్టరక్ గిరీష పీయస్

**రాయచోటి, నవంబర్ 02, ప్రభాత వార్త:**



2023 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి కరువు మండలాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. అన్నమయ్య జిల్లాలో 18 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించిట్లు జిల్లా కలెక్టర్ గిరీషా పీయస్ ఒక ప్రకటపలో తెలిపారు. అన్నమయ్య జిల్లాలోని గాలివీడు, రాయచోటి, చిన్నమండ్యెం,లక్కిరెడ్డిపల్లె, రామాపురం, గుర్రంకొండ, కలకడ, కంబంవారిపల్లె, పీలేరు, సుండుపల్లె,వీరబల్లి, తంబల్లవారిపల్లె, పెద్దమండ్యం, కురబలకోట, పెద్దతిప్ప సముద్రం, బి. కొత్తకోట, లను తీవ్రంగా ప్రభావితమైన మండలాలుగా, నందలూరు, పెనగలూరు లను మద్యస్థంగా కరువు మండలాలుగా రాష్ట్రప్రభుత్వం కరువు మండలాలుగా గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు.

## శభాష్.. ప్రభు, ఆనంద్, శ్రీనివాసులు..!

### - ప్రాణాలు కాపాడిన ముగ్గురు సిబ్బందికి వీక్లీ బెస్ట్ పెర్ఫార్‌మెన్స్ అవార్డు

### - జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్

**కడప క్రైం, నవంబరు 2, ప్రభాతవార్త:**



పోలీసు సిబ్బందిని ప్రోత్సహించే క్రమంలో ఇటీవల ప్రతవారం జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ అత్యుత్తమ పని తీరు కనబరిచిన వారికి వీక్లీ బెస్ట్ పెర్ఫార్‌మెన్స్ అవార్డు ను అందజేస్తున్నారు. ఈ నే పథ్యంలో గురువారం ముగ్గురు సిబ్బందిని ఎంపిక చేసి వీక్లీ బెస్ట్ పెర్ఫార్‌మెన్స్ అవార్డులో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో నగదు రివార్డు, ప్రశంసా పత్రాలను అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. కడప వన్‌టౌన్ పరిధిలో రైల్వే స్టేషన్‌లో పట్టాలపై పడి ఆత్మహత్య యత్నం చేసుకోబోతున్న రాయచోటికి చెందిన ఓ జంటను సమయస్ఫూర్తితో కాపాడి పోలీ సు శాఖ ప్రతిష్ట పెంచిన స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ ఎ.ప్రభు (ఎస్‌బీహె చ్‌సీ 1818), బ్లూకోల్ట్స్ 3 హెడ్ కానిస్టేబుల్ ఆనంద్(హెచ్‌సి 2008), స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు (హెచ్‌సీ 1233)లను జిల్లా ఎస్పీ అభినందించారు. స్ఫూర్తిదాయకమైన సేవలు అందంచి పోలీసు శాఖ ఔన్నత్యాన్ని పెంపొందించారని ముమ్ముందు ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.

## సమిష్టి కృషితో మండల అభివృద్ధి

### ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి



**నందలూరు, నవంబరు 2 ప్రభాతవార్త**

నందలూరు మండలంలోని మండల పరిషత్ కార్యాలయం ఎంపిడిఓ సౌభాగ్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల సమాఖ్య కార్యక్రమానికి ఎంపిపి మేడ విజయభాస్కర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధికి అందరూ కలిసి రావాలని కోరారు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. అలాగే గడప గడపకు కార్యక్రమంలో ప్రజలు ఇచ్చిన అర్జీలకు అధికారులు సరైన రీతిలో స్పం దించి వీలైనంత త్వరలో ఆ సమస్యలను పరిష్కరించాలని ఆయన తెలిపారు. ప్ర స్తుతం జరుగుతున్న జగన్ అన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని డాక్టర్లు తమ సి బ్బందితో పకడ్బంధీగా పూర్తి చేయాలని ఆయన అన్నారు. విద్యార్థులకు మధ్యా హ్న భోజన పథకంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బధ్యత ఎంఇఒ పైనే ఉందని తెలియజేశారు. బస్టాండ్ కూడలిలో చిన్నవర్షం పడితే నీరు రోడ్లపై నిలబడి ఉందని దానిని రోడ్డు పక్కన చెరువు కాలువ ఉందని అందులో పైపులు అమర్చి అక్కడ నీళ్లు నిలబడకుండా చేయాలని రోడ్లు, భవనాలశాఖ అసి స్టెంట్ ఇంజనీరు అనీల్‌కుమార్‌కు సూచనలు ఇచ్చారు. అందుకు ఆయన పది రో జుల్లోనే ఆ పనిని పూర్తి చేస్తామని ఎంపిపికి హామీ ఇవ్వడం జరిగింది.కార్యక్రమం లో జడ్‌పిటిసి సభ్యురాలు గడికోట ఉషా సుబ్బారెడ్డి, మండల ఉపాధ్యక్షులు నాయనపల్లి అనుదీప్ జైసింహా, అన్నమయ్య జిల్లా వక్ఫ్‌బోర్డు సభ్యులు సయ్య ద్‌అమీర్, మండల డిప్యూటీ తహశిల్దారు మోహన్‌కృష్ణ, ఎస్ఐ శంకర్‌నాయక్, ఈఒపిఆర్‌డి సతీష్, మండలానికి సంబంధించిన అధికారులు, సిబ్బంది, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## దగ్గుపాటి పురంధరేశ్వరికి ఘన సన్మానం

**రాజంపేట అర్బన్, నవంబరు 2 ప్రభాతవార్త**

భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధరేశ్వరిని రాజంపేట నియోజకవర్గ జనసేన నేతలు కలిశారు. రాజంపేట పర్యటనకు వచ్చిన ఆమెను అసెంబ్లి ఇన్‌ఛార్జి మలిశెట్టి వెంకటరమణ, నియోజకవర్గ నేత యల్లటూరు శ్రీనివాసరాజు కలిశారు. పురంధరేశ్వరిని దుశ్శాలువతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. రాజంపేటలో డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో ఐసియు వార్డు ఏర్పాటు చేయాలని పురంధరేశ్వరిని మలిశెట్టి వెంకటరమణ కోరారు.

## రీసర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయండి

### నిర్దేశించిన గడువులోగా రీ సర్వే పనులు పూర్తి చేయాలి

### సిసిఎల్ స్పెషల్ సిఎస్‌జీ సాయి ప్రసాద్



**రాయచోటి, నవంబర్ 02, ప్రభాత వార్త:**

భూ రీసర్వే కార్యక్రమమం ద్వారా భూ సమస్యలన్నీ పరిష్కరించడం జరుదుతుందని ఈ దిశగా అధికారులు సమన్వయంతో పని చేసి రీ సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని సిసిఎల్‌ఏ స్పెషల్ సీఎస్ జి సాయి ప్రసాద్ అన్నారు. గురువారం ఆయన అందరు జిల్లా కలెక్టర్ల, జాయింట్ కలెక్టర్లకు వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విజయవాడలోని తన కార్యాలయం నుండి సంబధిత శాఖల కార్యదర్శులతో కలసి వైయస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం, రీ సర్వే కార్యాచరణ, అమలుపై వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. రాయచోటి లోని మినీ వీడియో కాన్ఫరెన్సు హాలు నుండి జిల్లా కలెక్టర్ గిరీష పీయస్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, కెఆర్ ఆర్ సిఎస్‌డిసి శ్రీలేఖ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిసిఎల్ఏ స్పెషల్ సీఎస్‌జీ సాయి ప్రసాద్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఉన్న భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రీ సర్వే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. 3వ విడత రీ సర్వే కార్యక్రమాన్ని నిర్ధేశించిన గడువు లోగా పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ రీ సర్వే ద్వారా భూమి హద్దుల సమస్యలు పక్కాగా నిర్ధారించవచ్చు అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోన్ రెడ్డి నవంబర్14న ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన స్మశాన వాటికల స్థలాలు వారికి కేటాయించడం జరుగుతుందన్నారు.20 సంవత్సరాలు దాటిన టికెటీ భూములు ఆయా భూ యజమానులకు భూమి అమ్ముకునే వెసులుబాటు కల్పించడం జరుగుతుందన్నారు.